గాలము-తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు
చనిపోవుటను తగ్గించడానికి అంతర్జాతీయ
కార్యాచరణ ప్రణాళిక

♦

సొరచేపల సంరక్షణ మరియు నిర్వహణ విధానాలపై
అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక

♦

చేపల వేట సామర్ధ్యము మరియు సక్రమ నిర్వహణకు
అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక

Food and
Agriculture
Organization
of the United
Nations

# గాలము-తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చనిపోవుటను తగ్గించడానికి అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక

◆

# సొరచేపల సంరక్షణ మరియు నిర్వహణ విధానాలపై అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక

◆

# చేపల వేట సామర్థ్యము మరియు సక్రమ నిర్వహణకు అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక

ఐక్యరాజ్య సమితి వారి ఆహార మరియు వ్యవసాయ సంస్థ
రోమ్, 1999

ఐక్యరాజ్య సమితి వారి ఆహార మరియు వ్యవసాయ సంస్థ ఈ సమాచార ప్రచురణలో ఉపయోగించిన పదవీ హోదాల విషయములో గాని, వారు వ్రాసిన సమాచారము విషయములో గాని, అభివృద్ధి స్థితి గురించి గాని, న్యాయపరమైన విషయముగానీ, ఏదేశము గాని, ఏ ప్రదేశము గాని, నగరము గాని, ప్రాంతము గాని దానికి సంబంధించిన అధికారము ధృవీకరించబడటముగాని, వారిని సరిహద్దులు, ఆధీన స్థలములను నిర్ధారించడముగాని, ఈ విషములలో ఏవిధమైన అభిప్రాయము వ్యక్తీకరించ బడలేదు.

**అన్ని హక్కులు ప్రచురణ కర్తలవే.**

ప్రచురణ కర్తలనుండి ముందుగా అనుమతి పొందనిదే ఈ ప్రచురణలోని ఏ భాగముగాని ఏ విధముగానైన గాని,పునర్ముంద్రిచడముగాని, తిరిగి ఉపయుక్తమైన నిల్వ పద్ధతులలోగాని, ఫోటో కాపింగ్ మరియు యాంత్రిక ఎలక్ట్రానిక్ పరికరముల ద్వారా ఏవిధమైన సమాచారము పంపించుటగానిచేయరాదు. అట్టి అనుమతులు పొందుటకు డైరెక్టర్, సమాచార విభాగము, ఐక్యరాజ్య సమితి వారి ఆహార మరియు వ్యవసాయ సంస్థ వయలే డెల్లీ టర్మేడీ కారకల్ల, 0100 రోమ్, ఇటలీ వారి అనుమతి పొందవలసిన అవసరము, వాటి వివరములతో అభ్యర్థన పత్రము పంపవలయును.

© FAO, 1999

Translation: Seshasayana Rao

Translated and Printed by the Bay of Bengal Programme
Inter-Governmental Organisation
March 2016

**Bay of Bengal Programme**
**Inter-Governmental Organisation**
91, Saint Mary's Road, Abhiramapuram
Chennai - 600 018, Tamil Nadu, India
Tel: +91-44-24936294, 24936188; Fax: +91-44-24936102
Email: info@bobpigo.org; website: www.bobpigo.org

## ఈ ప్రచురణ పుస్తకము తయారీ విధానము

ఈ ప్రచురణ పుస్తకములో (3) అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళికల (IPOA) విషయములు పొందుపరచబడినవి.

- గాలము - తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తూ సముద్ర పక్షులు చనిపోవుటను తగ్గించడాని కి అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక (IPOA)
- సొరచేపల సంరక్షణ మరియు నిర్వహణ విధానాలపై అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక (IPOA)
- చేపలవేట సామర్థ్యము మరియు సక్రమ నిర్వహణకు అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక (IPOA)

"బాధ్యతాయుత చేపలవేట ప్రవర్తన నియమావళి" ప్రకారము వీటికి సంబధించిన విషయముల నిర్వప ాణ, అవసరముల గురించి, అంతర్జాతీయ ఒప్పందము ఆవశ్యకత గురించి 1997 లో ఇంటర్నేషనల్ ఫిషరీస్ కమిటీ (COFI) సభ్యులు తెలిపిన అభిప్రాయములను దృష్టిలో

ఉంచుకొని, ఈ అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించ బడినవి. ఈ మూడు అంతర్జాతీ య కార్యాచరణ ప్రణాళికలు స్వఛ్చందముగా తయారు చేయడం ఈ ప్రణాళికలకు మిక్కిలి అనుకూల మైన అంశము. 1998 లో ఆహార మరియు వ్యవసాయ సంస్థ సభ్యులు పాల్గొనిన విభిన్న ప్రభుత్వము ల రెండు సమావేశములలో ఈ మూడు అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించబడినవి. ఈ మూడు అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళికలు ఫిబ్రవరి, 1999, లో జరిగిన 23వ ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థకు అనుబంధముగా ఉన్న 23వ ఫిషరీస్ కమిటీచే అంగీకరించబడి తదుప రి జూన్, 1999 లో జరిగిన ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ కౌన్సిల్ సమావేశములో ఆమోదింప బడినది. విభిన్న ప్రభుత్వముల సమావేసముల నిర్వహణకు మరియు దాని ముందస్తు పనుల గురించి జపాన్, నార్వే, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా మరియు యూరోపియన్ కమీషన్ వారు ఆర్థిక సప ాయము అందించినారు.

**ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థ**

గాలము-తాడు చేపలవేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చనిపోవుటను తగ్గించడానికి అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక.

సొరచేపల సంరక్షణ మరియు నిర్వహణా విధానాలపైఅంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక. చేపలవేట సామర్థ్యము మరియు సక్రమ నిర్వహణకు అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక. p.40

**సారాంశము**

సముద్ర పక్షుల అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక (IPOA-SEABIRDS) మత్స్యకారులు, గాలము-తాడువిధానములో వేట చేయుచున్న అన్ని దేశములకు ఈ స్వఛ్ఛంద కార్యాచరణ ప్రణాళిక వర్తిస్తుంది. ఈ ప్రచురణలో సంబంధిత దేశములవారు అనుసరించవలసిన విధానములు, ఆదేశముల లో గాలము-తాడు చేపల వేటలో సముద్ర పక్షులు ఏదైనా ప్రమాదవశాత్తు మరణించుట అను సమస య్ తీవ్రతను మదింపచేయుట, తదనుగుణముగా సముద్ర పక్షుల సంరక్షణ జాతీయ కార్యాచరణ ప్రణ ళిక (NPOASEABIRDS) ను మమేకమ మరియు జాతీయ స్థాయిలో సమీక్ష సమావేశముల నిర్వహ ణ అంశములను నిర్ధారించడము సమాచార నివేదికలో పొందు పరచవలసిన అంశములు తెలుపబడిన వి. సంవత్సరములో నిర్ధారిత సమయములో పూర్తి చేయవలసిన పనులను తెలియపరచడమైనది.

సముద్ర పక్షుల సంరక్షణ అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళికలో (IPOA-SEA BIRDS) గాలము-తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చిక్కుకొని చనిపోవుట అంశమ ు తీవ్రతను నిర్ధారించి, దాని తీవ్రతను తగ్గించడానికి, ఆయా ప్రభుత్వములు జాతీయ కార్యాచరణప్రణా ళిక (NPOA-SEA BIRDS) అనుసరించడానికి, తగు సూచనలు పొందు పరచబడినవి. ఇందులో తీవ్రతను తగ్గించడానికి తెలిపిన సూచనలు ఇంతకు మునుపే కొన్ని దేశాలు అమలు పరచు ట జరిగినవి లేదా క్రొత్తగా రూపొందించబడినవి. ఈ అంశముల నిర్ధారణకు సంబంధించిన నిర్దేశిత ప్ర తముల వివరములు పొందుపరచబడినవి.

సొరచేపల సంరక్షణ అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక (IPOA - SHARKS): మత్స్యకారులు సొరచేపల వేట చేయుచున్న అన్ని దేశములకు వర్తిస్తుంది. ఈ ప్రచురణలో సంబంధిత దేశముల వారు అనుసరించ వలసిన విధానములు వారి దేశములో సొరచేపల వేట సమస్య తీవ్రతను మదింప చేయుటలో తదననుగుణంగా సొరచేపల సంరక్షణ జాతీయ కార్యాచరణ ప్రణాళిక (NPOA-SHARKS) ను మమేకము చేసుకొని మరియు జాతీయ స్థాయిలో సమీక్ష. సమావేశముల నిర్వహణ అంశములను నిర్ధారించడము, సమాచార నివేదికలో పొందుపరచవలసిన అంశములు తెలుపబడినవి. సంవత్సరములో నిర్ధారిత సమయములో పూర్తి చేయవలసిన పనులను తెలియపరచడమైనది.

**చేపల వేట సామర్ధ్యము, నిర్వహణకు అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక (IPOA - CAPACITY):**
మత్స్యకారులు సముద్రములో వేట చేయుచున్న అన్ని దేశములకు ఈ స్వఛ్ఛంద కార్యాచరణ ప్రణాళిక వర్తిస్తుంది. ఇందులో మొదటి విభాగములో అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళికలో దాని అంశములు, పరిమితులు, దీనిలో నిగూఢంగా ఉన్న మూల సూత్రాలు మరియు ఈ అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక ఉద్ధేశ్యాలు తెలుపబడినవి. ఈ విభాగములో తీసుకొనవలసిన కార్యాచరణ అంశముల గురించి, దానిని సత్వరమే అమలు చేయవలసిన ఆవశ్యకత గురించి పేర్కొనబడినది. ఈ సంవత్సర కార్యాచరణ ప్రణాళికలో చేపల వేట సామర్ధ్యమును మదింపు చేసి, పర్యవేక్షించవలసిన ఆవశ్యకత గురించి, తదనగుణంగా జాతీయ కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయవలసిన అంశములు విపులీకరించబడినవి. కార్యాచరణ ప్రణాళిక సత్వరమే అమలు చేయుటకు కావలసిన శాస్త్రీయ, సాంకేతిక సహకారముల లభ్యత, జాతీయ, అంతర్జాతీయ సమాచార నివేదికల రూపకల్పన అందులో ఆహార మరియు వ్యవసాయ సంస్థ నిర్వహించే పాత్ర వివరించడమైనది. సంవత్సరములో నిర్ధారిత సమయములో పూర్తి చేయవలసిన పనులను తెలియ పరచడమైనది.

# విషయ సూచిక


| | పేజీ నెంబరు. |
|---|---|
| గాలము - తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చనిపోవుటను తగ్గించడానికి అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక. | 7 |
| సొరచేపల సంరక్షణ మరియు నిర్వహణ విధానాలపై అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక. | 25 |
| చేపల వేట సామర్థ్యము మరియు సక్రమ నిర్వహణకు అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక. | 36 |

# గాలము - తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చనిపోవుటను తగ్గించడానికి అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక

**ఉపోద్ఘాతము:**

**1.** ప్రపంచములోని వివిధ దేశాలలో వాణిజ్య పరంగా గాలము-తాడు చేపల వేట చేయడము అందులో ప్రమాదవశాత్తు సముద్రపక్షులు చనిపోవటము జరుగుతున్నది. దీని తీవ్రతను బట్టి వ్యతిరేక ప్రభావము లు గమనించడము జరుగుచున్నది. ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు గాలములో చిక్కుకొనుట వలన చేపల ఉత్పత్తి, త్పాదకతపై కూడా వ్యతిరేక ప్రభావము ఏర్పడుతున్నది. విభిన్న ప్రభుత్వాలు, స్వఛ్ఛ ంద సంస్థలు (NGOS) మరియు వాణిజ్య పరంగా చేపల వేట చేయు మత్స్యకారుల సంస్థలు ఈ విధ ంగా గాలము - తాడు వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చనిపోవుట తగ్గించాలనికోరుత అభ్యర్థన లు చేసినారు.

**2.** గాలము - తాడు చేపల వేటలో సాధారణంగా దొరికే సముద్రపు చేపలు: తూర (Tuna), కత్తి చేప (Swordfish), బిల్‌చేప (Billfish) దక్షిణ ప్రాంత మహాసముద్రములో దొరుకును, Patagonian Tooth Fish, ఉత్తర ప్రాంత మహాసముద్రములో (పసిఫిక్ మరియు అట్లాంటిక్)Hali But, Black Cod, Hal But, Haddock, Tusk And Ling, దొరుకును దక్షిణ ప్రాంత మహా సముద్రములలో చేపల వేటలో చిక్కుకొనే సముద్ర పక్షులలో Albatross మరియు Petrels, ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రములో Northen Fulmars మరియు ఉత్తర పసిఫిక్ మహాసముద్ర ప్రాంతములో Albatross, Gullsమరియు Fulmars ఉంటాయి.

**3.** అంటార్కిటిక్ సముద్ర జీవుల సంతతి పరిరక్షణ కమీషను Commissionon Conservation of Antarctic Marine Resources (CCAMLR) వారు **1992** సంవత్సరములో దక్షిణ ప్రాంత మహాసముద్రములలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చనిపోవుటను తగ్గించడానికి కొన్ని సరియైన ఉపాయములు, ఈ సంస్థకు అనుబంధముగా ఉన్న **23** సభ్య దేశాలలో స్వీకరించడము జరిగినది.

**4.** దక్షిణ ప్రాంత బ్లూఫిన్ ట్యూనా పరిరక్షణ కమిషన్ Commission of the Conservation of southern blu FinTuna (CCSBT) ఆధిపత్యములో ఆస్ట్రేలియా, జపాన్ మరియు న్యూజిలాండ్ దేశాలు తమ ప్రాంతములలో సముద్ర పక్షులు గాలము-తాడు చేపల వేటలో చిక్కుకొని చనిపోవు తీవ్రతను నిర్ధారించుకొని **1994** సం॥ నుండి దాని తీవ్రతను తగ్గించడానికి తగు ఉపాయములు అమలుచేయుచున్నారు. పైన పేర్కొన్న సంస్థ **1995**లో ప్రమాదవశాత్తు గాలము - తాడు వేటలో సమ ుద్ర పక్షులు, పర్యావరణ పరంగా సంబంధిత ఇతర జీవ జాతుల సంరక్షణకు సిఫారసులు చేసినారు. ఇందులో సంబంధిత జీవరాశుల గణాంక వివరాలు ఇతర సమాచారము సేకరించడము, తీవ్రతను తగ్గించే ఉపాయాలు, అంశాలను భోధించడము, సమాచార విచారణ గురించి విధాన పత్రము రూపొం దించబడింది. CCSBTసభ్య దేశాలు పక్షులు దరిచేరకుండా ఉండటానికి TORIPOLESఉపయోగిం చడము ఒక నియమముగా నిర్ధారించింది.

5. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా లో గాలము - తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులుచిక్కుకొని పోవు తీవ్రతను తగ్గించడానికి చేపల వేట క్రమబద్ధీకరించడానికి 1997 సంవత్సరములో అలీషియన్ ద్వీపాలు మరియు అలస్కా Gulf లోను, 1998 సం॥ లో Halibut fishery ను క్రమబద్దీకరించడము జరిగింది USAవారు ప్రస్తుతము హవాయన్ ద్వీపాలలో సముద్ర ఉపరితలములో జరుగు గాలము-తాడు వేట క్రమబద్దీకరణ గురించి దృష్టి సారించినారు. ఇతర దేశాలు కూడా ఈ సమస్య తీవ్రతను తగ్గించడానికి తగు నివారణ ఉపాయాలు రూపొందించి మమేకము చేసుకొనినారు.

**సమస్య ఉత్పన్నము:**

6. మార్చి 1997 లో జరిగిన 23వ కమిటీ ఆన్ ఫిషరీస్ (WFI) మహాసభలో గాలము - తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చిక్కుకొని చనిపోవుట కొనసాగుతున్నందున ఈ పక్షుల సంఖ్యపై తీవ్ర వ్యతిరేక ప్రభావము ఏర్పడినదని ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థను బడ్జెట్ కేటాయింపులకు అదనంగా నిధులు కేటాయిస్తూ ఒక నిపుణుల సంఘమును ఏర్పాటు చేయవలసినదిగా కోరడమైనది. ఈ సంఘము గాలము-తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులుచని పోవుటనుతగ్గించే ఉద్దేశ్యముతో ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి మార్గదర్శక సూత్రాలను తదుపరి జరిగే కమిటీ ఆన్ ఫిషరీస్ (WFI) సమావేశములోగా ఖరారు చేయవలసినదిగ ప్రతిపాదించడము జరిగింది.

7. 25-27 మార్చి 1998 టోక్యోనగరములో జరిగిన సాంకేతిక కార్యాపేక్ష సంఘములో గాలము- తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చనిపోవుట తగ్గించడానికి ఒక అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక (IPOASEABIRDS) రూపొందించడమైనది ఈ అంశముల పైన సొరచేపల సంరక్షణ అంశము పైన, చేపల వేటలో సామర్థ్యము సక్రమ నిర్వహణ అంశము పైన, మరియు గాలము - తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చనిపోవుట తగ్గించే అంశము పైన 26-30 అక్టోబర్ 1998 తేదీలలో జరిగిన సమావేశములోను, రోమ్‌నగరములో జరిగిన సన్నాహక ముందస్తు సమావేశము తేది. 22-24 1998 జులై లోనూ విస్తృతంగా చర్చించి ప్రణాళిక ఖరారు చేయడమైది.

**ప్రచురణ స్వభావికత మరియు పరిమితులు**

8. సముద్ర పక్షుల గురించి రూపొందించిన అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక స్వేచ్ఛ పూరకమైనది. బాధ్యతయుత చేపల వేటకు సంబంధించిన ప్రవర్తన నియమావళిలోని ఆర్టికల్ 2 (d) లో పేర్కొనిన పరిధులకు లోబడి ఈ ప్రణాళిక వివరించబడినది. ఇదే ప్రవర్తన నియమావళిలోని ఆర్టికల్ (3) లో సూచించిన అంశములు ఈ కార్యాచరణ ప్రణాళిక అనువర్తించడానికి మరియు ఇతర అంతర్జాతీయ చట్టములకు గల సంబంధాన్ని తెలుపడానికి తోడ్పడుతుంది. ఈ అంశములకు సంబంధముగల అన్ని దేశముల వారిని ఈ ప్రణాళిక అమలు చేయవలసినదిగా ప్రోత్సహించడమైనది.(3)

---

1. సూచిక: ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థ వారు టోక్యోనగరములో 25-27 మార్చి 1998 తేదీలలో గాలము - తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చనిపోవడము తగ్గించడానికి ఏర్పరచిన కార్యాపేక్ష సంఘము వారి నివేదిక FAO ఫిషరీస్ రిపోర్టు నెం.585)

2. సూచిక: 22-24 తేదీలలో జులై 1998న రోమ్ నగరములో చేపల వేట సామర్థ్యము సక్రమ నిర్వహణ, సొరచేపల సంరక్షణ మరియు గాలము - తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చనిపోవుట తగ్గించు ఉద్దేశ్యములతో సంప్రదింపులకు జరిగిన సన్నాహక ముందస్తు సమావేశమునకు సంబంధించిన నివేదిక FAO ఫిషరీస్ రిపోర్టు నెం.585)

9. సముద్ర పక్షుల గురించి రూపొందించిన అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక (IPOA - SEA BIRDS) వివిధ దేశముల వారు తమ పడవలతో గానీ లేదా విదేశీ పడవలతో గానీ, దూర ప్రాంత సముద్ర జలాలలో గాని తమ ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్ (EEZ) లోని సముద్ర జలాల్లో గాని గాలవ ఖ - త్రాడు చేపల వేటచేయు సందర్భములో ఈ ప్రణాళిక వర్తిస్తుంది.

**ఉద్ధేశ్యము.**

10. భాధ్యతాయుత చేపల వేట ప్రవర్తన నియమావళికి చెందిన ఆర్టికల్స్ 7.6.9 మరియు 8.5 లో పేర్కొనిన ఉద్దేశ్యములను దృష్టిలో ఉంచుకొని, ఏ సముద్ర జలాల్లో గాని, గాలము - తాడు చేపల, వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చనిపోవడము తగ్గించాలనే ఉద్ధేశ్యముతో రూపొందించబడింది.

**అమలుచేయు విధానము**

11. గాలము - తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చనిపోవుడము తగ్గించడానికి రూపొందించిన అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళికను, వివిధ దేశములు ప్రత్యేకంగా రూపొందించిన చర్యలను అమలు చేయవలసియున్నది. ఈ చర్చలు సంబంధిత అంతర్జాతీయ సంస్థల సహాయ సహకారములతో తదనుగుణంగా చేసిన మార్పులతో అమలు చేయవలసియున్నది. ఈ గాలము - తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చనిపోవుట సమస్య తీవ్రతపై ఆధార పడి మార్పులతో కూడిన కార్యాచరణ ప్రణాళికలో చర్యలు అమలు చేయవలెను.

12. ఈ రకమైన గాలము - తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చనిపోవు సంధర్భములు ఏవేనీ ఉన్నాయో అను అంశము మదింపుచేసుకొని సమస్యను నిర్ధారించుకోవాలి. ఈ సమస్య ఉత్పన్నము అయిన సందర్భాలలో, గాలము - తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చనిపోవుట తగ్గించడానికి అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళికను మమేకము చేసుకోవాలి. (NPOASEA BIRDS) (గాలము - తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులుచనిపోవు సందర్భములలో రూపొందించిన జాతీయ కార్యాచరణ ప్రణాళిక పొందుపరచవలసిన సాంకేతిక సమాచారము ఈ క్రింద వివరించబడినది. ఈ రకమైన సముద్ర పక్షులకు సంబంధించిన జాతీయ కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనలో ప్రాంతీయ మత్స్యనిర్వహణ సంస్థల అనుభవాలను తగిన రీతిలో అనుసంధానము చేస్తూ రూపొందించాలి. సముద్ర పక్షుల జాతీయ కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనకు కావలసిన సాంకేతిక సహాయాన్ని, నిపుణుల జాబితాను, వివిధ దేశాలకు ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థవారు అందచేయవలయును.

13. సముద్ర పక్షుల జాతీయ కార్యాచరణ ప్రణాళిక రూపొందించవలసిన ఆవశ్యకత లేదని నిర్ధారించిన దేశాలు, ఈ నిర్ణయాన్ని నిర్ధారిత సమయ వ్యవధులలో తప్పకుండా సమీక్షించాలి. ఈ సమీక్షలో చేపల వేట విధానాలను విస్తృతంగా అమలు చేయుట, లభ్యమయ్యే చేపల సంతతిలో మార్పులు

---

3.సూచిక: ఈ ప్రచురణలో "దేశము" అను పదము ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థ అనుబంధ స్వభ్య దేశాలకు సభ్యులు కాని దేశాలకు అదే విధంగా చేపల వేటచేయు "ఎంటిటీస్‌కు" కూడా అవసరమైన మార్పులతో (MUTATIS MUTANDIS) అనువర్తిస్తుంది.

జరుగుతుండటము, గాలము -తాడు చేపల వేటలో ఆధునిక పద్ధతులను ప్రవేశ పెట్టడము వంటిఅంశ ములపైసమీక్షించాలి. ఇట్టి సమీక్షల తరువాత సముద్ర పక్షులు చనిపోవుట అను సమస్య ఉత్పన్నమైన చో పేర 12లో పేర్కొనిన విధాన ప్రక్రియ ఆధారంగా సముద్ర పక్షుల జాతీయ కార్యాచరణ ప్రణాళికను 2 సంవత్సరములలోపు అమలు చేయవలెను.

14. ఆయాదేశముల సముద్ర పక్షుల జాతీయ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ సమీక్ష మదింపు అంశములను జతచేయవలెను.

15. సముద్ర పక్షుల జాతీయ కార్యాచరణ ప్రణాళిక రూపొందించడము, అమలు చేయడము, సమీక్షించడము ప్రతిదేశము యొక్క భాధ్యత.

16. గాలము - తాడు చేపలవేట విధానము వివిధ ప్రాంతాలలో విభిన్నంగా, ప్రత్యేకంగా ఉండే అంశాన్ని గుర్తెరిగి ఆయా దేశాలు తదనుగుణమైన సమస్య తీవ్రత తగ్గింపు చర్యలు తీసుకోవడానికి ఆయా ప్రాంతాలలో చేపల వేట జరుగుతున్న పద్ధతులను క్షేత్ర పరిశీలన ద్వారానే సాధించగలము. గాలము - తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చనిపోవుట జరుగుచున్న ప్రాంతాలలో ఈ సమస్య తీవ్రతను తగ్గించడానికి సాంకేతిక మరియు కార్యాచరణ అంశములు ప్రస్తుతము ఏ విధముగా ఉపయోగింపబడుచున్నవో మరియు కొత్తగా రూపొందించబడుచున్నవో అనే అంశాలను పరిశీలించాలి. ఈ ప్రచురణ చివరి భాగములో వివిధ దేశాలు రూపొందించిన కార్యనిర్వహక అంశము లపై సాంకేతిక సమాచారము పొందుపరచబడినది. ("గాలము - తాడు చేపల వేట విధానములో ప్రవ ాదవశాత్తు సముద్ర పక్షులు చనిపోవుట తగ్గించడానికి రూపొందించబడుచున్న జాతీయ కార్యాచరణ పణాళికపై సాంకేతిక సమాచారము") ఏ దేశము కానీ ఈ కార్యాచరణ ప్రణాళికలో పేర్కొనబడి, అమల ంలో ఉన్న కార్యనిర్వాహక అంశములను గాని రూపొందించబడుచున్న అంశములనుగానీఅమలు చేయ టలో ఆయా దేశములపై ఏ విధమైన ఆంక్షలు లేకుండా వారు స్వేచ్ఛగా కార్యనిర్వాహక అంశములు ఎంచుకోవచ్చును. ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థవారి సర్క్యులర్ నెం.937 లో ఈ సమ్య తీవ్రతను తగ్గించే విధానములు, అమలులో ఉన్న అంశములు రూపొందించ బడుచున్న అంశములు మొదలగు వానిపై సమగ్ర వివిరణ చర్చలు పొందుపరచబడినవి.

17. 2001 సంవత్సరములో జరిగే కమిటీ ఆన్ ఫిషరీస్ సమావేశముల లోపు, ఈ సముద్ర పక్షుల జాతీయ కార్యాచరణ ప్రణాళికను ఆయా దేశములు అమలు పరుచుట ప్రారంభించ వలసియున్నది.

18. ఆయా దేశాలవారు క్రమబద్ధంగా కనీసము ప్రతి నాలుగు సంవత్సరములకు ఒక పర్యాయము ఈ సముద్ర పక్షుల జాతీయ కార్యాచరణ ప్రణాళిక అమలును సమీక్షించాలి. సముద్ర పక్షుల జాతీయ కార్యాచరణ ప్రణాళిక అమలు సామర్థ్యమును పెంపొందించడానికి అమలు చేయు వ్యూహములకు ఖర్చు మూల్యాంకన చేస్తూ ఉండాలి.

19. గాలము - తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చనిపోవుట తగ్గించడానికి సంబంధిత దేశాలు, ఆయా దేశాల శక్తి సామర్ధ్యములకు లోబడి ప్రాంతీయ, ఉపప్రాంతీయ మత్స్యసంబంధ సంస్థల సహాయ సహకారములు, సౌలభ్యత మరియు ఇతర రకముల సహకారమును పొందవలసి ఉన్నది.

20. సముద్ర పక్షుల అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక అమలు చేయు దేశాలు ప్రపంచవ్యాప్తంగా ప్రమాదవశాత్తు చనిపోవుట అనే సమస్య తీవ్రతరంగా ఉన్న దృష్ట్యా, ఏఏ దేశాలలో గాలము - తాడు చేపల వేట జరుగుచున్నదో ఆయా దేశాల సహాయ సహకారాలు పొందుట అత్యంత ఆవశ్యకము అని గుర్తించవలయును.

21. ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థ వారి భాద్యతాయుత చేపల వేట ప్రవర్తనా నియమావళి అమలు చేయు దిశగా ప్రతి రెండు సంవత్సరములకు ఒక సారి నివేదికలు సమర్పించునపుడు, ఆయా దేశాలు, సముద్ర పక్షుల అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక అమలు చేయుట, మెరుగుపరచుటతో బాటు మదింపులో ప్రగతి కూడా నివేదించాలి. ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థ (ప్ర.ఆ.వ్య.సంస్థ వారి పాత్ర)

22. సముద్ర పక్షుల అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక అమలు చేయుటకు, సంబంధిత దేశాలకు, ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థవారు వివిధ సమావేశములలో తీసుకున్న నిర్ణయములకు అనుగుణంగాను (ప్ర.ఆ.వ్య.సం.) సాధారణంగా అమలు చేయుచున్న కార్యక్రమాల పరిధికి లోబడ కావలసిన చేయూత ఇవ్వవలెను.

23. సముద్ర పక్షుల అంతర్జాతాయ కార్యాచరణ ప్రణాళిక మెరుగుపరచడానికి, అమలు చేయుటకు కావలసిన చేయూత ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థవారు వివిధ సమావేశములలో తీసుకున్న నిర్ణయములకు అనుగుణంగా, ఇంతకు మునుపే ఆయా దేశాలలో జరుగుతున్నసాంకేతిక సహాయ ప్రాజెక్టుల సాధారణ నిధుల లభ్యతను బట్టి మరియు (ప్ర.ఆ.వ్య.సం.)కు ఈ పథకము క్రిందఇచ్చిన ప్రత్యేక బడ్జెట్ కేటాయింపుల ద్వారా గాని నిధులు సమకూర్చవలెను.

24. సముద్ర పక్షుల అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక అమలులో జరుగుతున్న ప్రగతిని ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థ వారి కమిటీ ఆన్ ఫిషరీస్ ద్వారా ప్రతి రెండు సంవత్సరములకు ఒక సారి నివేదిక సమర్పించ వలెను.

**గాలము - త్రాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చిక్కుకొని చనిపోవుటను తగ్గించడానికి జాతీయ కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి కావలసిన సాంకేతిక సమాచారము.**

సముద్ర పక్షుల జాతీయ కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి ఈ క్రింద ఇవ్వబడిన సమాచారము తప్పని సరిగా పొందు పరచవలసిన అంశము కాకపోయినప్పటికీ ఇది మార్గదర్శకంగా ఉపయుక్తమైనది.

గాలము - తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చనిపోవుటను తగ్గించడానికి జాతీయ కార్యాచరణ ప్రణాళికను ఆయా దేశముల వారు రూపకల్పన చేసి అమలు చేసి మరియు క్రమబద్ధంగా మదింపచేయుచున్న ప్రణాళిక.

1. అంచనా: గాలము - తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చనిపోవు సమస్య తీవ్రత అంచనా వేయుట దీని ఉద్దేశ్యము.

2. ఈ క్రింద పేర్కొన్న అంశములే కాకుండా అదనపు అంశములు కూడా కలిపి సమాచార సేకరణ విశ్లేషణలు మదింపచేయవలెను.

**సముద్ర పక్షుల జాతీయ కార్యాచరణ ప్రణాళిక ఆవశ్యకత మూల్యాకను చేయుటకు ఉపయోగించిన ప్రమాణములు**

- సముద్ర చేపలు వేటచేయు పడవల గణాంక వివిరములు (పడవల సంఖ్య, పరిమాణము)
- చేపల వేట సాంకేతిక వివిరములు (సముద్ర ఉపరితల లోతు సముద్రపు వేట విధానములు)చేపల వేట చేయుప్రాంతాలు
- వివిధ కాలములలో, ప్రజాతి పరంగా వాడుచున్న గాలము/కొక్కెము త్రాడుల వివిరములు, చేపలవేట వివిరములు మొదలగునవి.
- వేట చేయు ప్రాంతములో సముద్ర పక్షుల జనాభా స్థితిగతులు, (సమాచారము లభించినచో)
- ప్రతి సంవత్సరము 1000 గాలము - తాడు చేపల వేటలో ప్రజాతి పరంగా చిక్కుకొను సముద్ర పక్షుల వివిరములు.
- సముద్ర పక్షులు ప్రమాదవశాత్తు చిక్కుకొనుటను తగ్గించడానికి అమలు చేయుచున్న పద్ధతు వాటి ప్రయోజనము.
- ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చిక్కుకొనుటను మదింపచేయుట (దానికి వాడుతున్న పథకుల వివిరములు)
- సముద్ర పక్షుల - జాతీయ కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, అమలుచేయుట గురించి అంతిమ నిర్ణయములు మరియు నిశ్చయములపై కథనము.

**II. సముద్ర పక్షులు – జాతీయ కార్యాచరణ ప్రణాళిక**

**సముద్ర పక్షులు – జాతీయ కార్యాచరణ ప్రణాళికలో పొందుపరుచ వలసిన అంశములు.**

### 1. సమస్య తీవ్రతను తగ్గించుటకు చర్యలు పేర్కొనుట

సముద్ర పక్షులు - జాతీయ కార్యాచరణ ప్రణాళికలో సమస్య తీవ్రతను తగ్గించుటకు తదనుగుణమైన చర్యలు పేర్కొనవలెను. ఇవి మత్స్య పరిశ్రమలో సమర్థవంతమైన చర్యలుగా నిరూపించబడినవి మరియు మూల్యాంకనల ఖర్చుల పరంగా ఉండాలి. ఈ విధంగా రూపొందించిన సమస్య తీవ్రత తగ్గింపు చర్యలలో ఆయా దేశాలు తమకు ఉపయుక్తమైన చర్యలు ఏవో గుర్తించి క్రోడీకరించినచో ఈ గాలము - తాడు చేపల వేటలో తమ దేశములో ప్రస్తుతము ఉన్న స్థితిగతులకు ప్రత్యేకంగా రూపొందించిన ప్రణాళికగా రూపొందుతుంది.

### 2. పరిశోధన మరియు అభివృద్ధి

సముద్ర పక్షుల - జాతీయ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పరిశోధన మరియు అభివృద్ధికి క్రింద పేర్కొన్న ఈ అంశములు పొందు పరచవలయును. (I) సముద్ర పక్షులు చేపలు వేట ప్రాంతాలకు దరిచేరకుండా తరిమివేయుటకు ప్రయోగాత్మకమైనమరియు సమర్థవంతమైన పరికరముల రూపకల్పన, (II) సముద్ర పక్షులు ప్రమాదవశాత్తు చేపల వేటలో చిక్కుకొని చనిపోవుట తగ్గించే విధంగా, తగిన సాంకేతిక పరిజ్ఞానము ఆచరణ విధానాలు మెరుగుపరుచుట, మరియు (III) ముఖ్యంగా సమస్యాత్మకమైన గాలము - తాడు చేపల వేట విధానములో సమస్య తీవ్రతను తగ్గించుటకు ఉపయోగించుచున్న విధానముల గురించి ప్రత్యేక పరిశోధన మరియు Evaluation చేయుట

**3. విద్య, శిక్షణ మరియు ప్రచారము**

సముద్ర పక్షుల జాతీయ కార్యాచరణ ప్రణాళిక ద్వారా మత్స్యకారులలో మత్స్యకారుల సమాజము మరియు తదితర సముదాయములలో ఆయా ప్రాంతములలో గాలము - తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చనిపోవుటను తగ్గించవలసిన ఆవశ్యకత గురించి అవగాహన కల్పించవలెను.గాలము - తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చిక్కుకొనుటను తగ్గించడానికి ఏర్పరచిన జాతీయ మరియు అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళికలు తదితర సమాచారము, మరయు చేపల వేట జాతీయ పరిశ్రమ ద్వారా సముద్ర పక్షులు - జాతీయ కార్యాచరణ ప్రణాళిక అమలును ప్రోత్సహించవలెను.

సముద్ర పక్షులు ప్రమాదవశాత్తు చేపల వేటలో చిక్కుకొను తీవ్రతను తగ్గించడానికి కావలసిన సాంకేతిక అంశములు మరియు ఆర్థిక సహాయము గురించి సమగ్ర సమాచారము.

సముద్ర పరిశ్రమలో పాల్గొనుచున్న మత్స్యకారులకు మత్స్యమేనేజరులకు, వేట పరికరముల సాంకేతిక నిపుణులకు, సముద్ర చేపల వేట ఆర్కిటెక్టులకు, పడవ తయారీ పరిశ్రమ వారికి, చేపల సంరక్షకులకం మరియు చేపల వేటపై ఆశక్తి కనబరచు సామాన్య ప్రజానికానికి ఉపయోగపడే విధంగాకార్యాచరణ ప్రణాళిక రూపొందించబడి అమలు చేయవలెను. ఈ విధమైన పథకములు సముద్ర చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చిక్కుకొని పోవుట తగ్గించే చర్యలపై విశేషంగా అవగాహన కల్పించాలి. ఈ రకమైన ప్రజా ప్రయోజనపరంగా రూపొందించిన పథకములలో భోధించవలసిన పాఠ్యాంశములు మరియు మార్గదర్శక సూత్రములను అందరికి అందుబాటులో ఉండే విధంగా వీడియోలు, కరపత్రాల, సమాచార పత్రాలు, మరియు పోస్టర్ల ద్వారా బోధన జరగాలి. ఈ పథకములో చేపల వేటకు సంబంధించిన వివిధఅంశములు అనగా పరిరక్షణా చేపలవేట సామర్థ్యము పెంపుదల అదేవిధంగా సముద్ర పక్షులు చేపల వేటలో ఎరగా వాడే జీవసంతతి తినివేయుట తగ్గించి తద్వారా ఖర్చులు తగ్గించుకోవడము మొదలగునవి ఉన్నవి.

**4. గణాంక వివరాల సేకరణ**

గాలము - తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చిక్కుకొనుటకు సంబంధించిన వివిధ గణాంక వివిరముల సేకరణ పథకములు విశ్వసనీయమైనవిగా ఉండాలి.

## గాలము - తాడు చేపల వేటలో సముద్ర పక్షులు ప్రమాదవశాత్తు చిక్కుకొను సందర్భాలు తగ్గించడానికి రూపొందించిన కొన్ని సాంకేతిక మరియు ప్రయోగాత్మక చర్యలపై సాంకేతిక నివేదిక

**I. ఉపోద్ఘాతము :**

సముద్ర పక్షులు ప్రమాదవశాత్తు చేపల వేట పరికరములలో చిక్కుకొనుట తగ్గించాలంటే సముద్ర పక్షులు మరియు 'ఎర' వేసి సిద్ధము చేసిన గాలముల మధ్య సంపర్కము జరిగే సందర్భాలను తగ్గించాలి. వివిధ పరిష్కారాలను సంఘటితము మరియు సమన్వయము చేసి వాటిని అమలు చేసినపుడు సమస్య తీవ్రత సమర్థవంతముగా తగ్గించగలము ఈ సమస్య పరిష్కారముల సమర్థత వాటిని ఉపయోగించడానికి మత్స్యకారులకు అయ్యే ఖర్చుల గురించి క్లుప్తంగా వివరించడ మైనది. 'సమర్థత' అనే పదము ఇచ్చుట వాడుకలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చిక్కుకొను సందర్భాలు ఎంత వరకు

తగ్గినదో అను అంశమును నిర్వచించును. 'ఖర్చులు' అనగా మొదటిసారిగా అమలులో ఉన్న పథకము నిర్వహణకు వెచ్చించే నిధులు మరియు ఖర్చులు అని నిర్వచనము

క్షేత్రములలో మత్స్యకారులు మరియు పరిశోధకులు సాంకేతిక అంశములను మెరుగుపరచుతూ ఎన్నో క్రొత్త పరిష్కార మార్గాలు అన్వేషించుచున్నారు అంటే మున్ముందు ఇట్టి పరిష్కార మార్గాల పట్టిక ఎంతో అభివృద్ధి చెందగలదు.

తమ దేశములో గాలము - తాడు సముద్రపు చేపల వేట పరిస్థితులు, చేపల వేట అవసరములు, సమస్య పరిష్కారానికి వివిధ దేశాలలో అమలులో ఉన్న పరిష్కార మార్గాల సమర్ధతను దృష్టిలో పెట్టుకొని తమకు అనుకూలమైన పరిష్కార మార్గాలను మరియు పరికరాలను క్రోడీకరించి సమన్వయపరచి అమలు పరిచినచో వారికి అవి చాలా ఉపయుక్తంగా ఉంటాయి.

ఈ క్రింద పేర్కొనిని అంశాలు సమగ్రమైనవి మరియు నియుక్తమైనవిగా భావించరాదు, ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థ కొత్తగా రూపొందించుచున్న పరిష్కార మార్గాల గణాంక వ్యవస్థను database రూపొందించి అందుబాటులో ఉంచుతుంది.

**II. సాంకేతిక అంశములు:**

**1. "ఎరలు" త్వరగా మునిగిపోయే విధంగా ఏర్పడమ**

(ఎ) గాలము - తాడు వేట పరికరము బరువును సరిచూచుకొనుట.

ఆశయము : 'ఎర'తో తయారు చేసిన కొక్కెము త్వరగా మునిగిపోయినట్లు అమర్చినచో సముద్ర పక్షులు వీటి బారిన పడే కాలవ్యవధి తగ్గుతుంది

సామర్థ్యము : గాలము - తాడు వేట పరికరముల బరువును సరిగాతూచు పద్ధతిలో తగిన విధంగా కొక్కెములకు 'ఎర'లు వేసి తయారు చేసుకొను పద్ధతిలో, సముద్ర పక్షులు ఎరలు తినడము తగ్గి, అందువలన జరిగే నష్టము తగ్గినట్లు పరిశోధనలు తెలుపుచున్నవి.

ఖర్చు ః ఎక్కువ బరువు ఉండే పరికరములు, ముంపుడురాళ్ళు మొదలగునవి త్వరగా మునుగుటకు తోడ్పడునవి కాన వాటి ఖరీదుకు అగు ఖర్చు అదే విధంగా చేపల వేటలో పడిపోయిన వాటిని తిరిగి సమకూర్చుకొనడానికి అయ్యే ఖర్చు

(బి) అతిశీతలీకరణ చేసిన "చేప ఎరలు"

ఆశయము : 'ఎర'గా ఉపయోగించే చేపలు అతిశీతలీకరణ చేసి గాని గాలిని నేరుగా పీల్చగలిగే చేపల' ఏర్ బ్లాడర్' ను ఛిద్రము చేసిగాని ఎరగా ఉపయోగించుట.

సామర్థ్యము : అతిశీతలీకరణ చేసిన చేపలు 'ఎర'గా వాడుట వలన బరువు పెరిగి సముద్ర పక్షులు ప్రమాదవశాత్తు చిక్కుకొనే సందర్భాలు తగ్గినవి. అదే విధముగా గాలిని నేరుగా పీల్చగలగే చేపల 'ఏర్ బ్లాడర్' ను భద్రము చేసి 'ఎర'గా వాడినట్లయితే అవి మిగతా ఏర్‌బ్లాడము భద్రము చేయని 'ఎరచేపల' కన్న త్వరగా మునగడము జరిగింది.

ఖర్చు : 'ఎర' గా ఉపయోగించే చేపలను అతిశీతలీకరణము చేయడానికి కావలసిన శీతలీకరణ పరికరముల ఖర్చు 'ఏర్‌బ్లాడర్' గల చేపలు ఎరగా వాడినట్లైతే వేట పరికరములు మునిగి ఉండడానికి అదనంగా కావలసిన ముంపుడురాళ్ళ ఖరీదుకు అగు ఖర్చు.

**(సి) గాలము – త్రాడు సెట్టింగ్ చేయుటకు యంత్రములు**

ఆశయము: వేట పరికరములు తయారు చేయునపుడు గాలము - తాడు టెన్షన్ తేసివేసినచో తాడు త్వరగా మునుగుతుంది.

సామర్థ్యము : ఈ విషయము గురించి పరిమాణాత్మకంగా మదింపు జరుగనప్పటికి గాలము - త్రాడు టెన్షన్ లేకపోవడము వలన త్వరగా మునగడము తద్వారా సముద్ర పక్షులు చేపల ఎరతో తయారు చేసిన గాలము - కొక్కెముతో సముద్ర పక్షులు సంపర్కము పొందు కాలవ్యవధి తగ్గిపోవడం జరిగింది.

ఖర్చు : కొన్ని రకాల చేపల వేటకు ఈ గాలము - త్రాడు సెట్టింగ్ చేయుటకు యంత్రము కొనుగోలు ఖర్చు

## 2. గాలము – త్రాడు వేట పరికరమునకు Chute Capsule లేదా Funnel,లాంటి పరికరములను నీటిలోన అమర్చడము

ఆశయము : గాలము - తాడుకు 'ఎర' తయారు చేసిన కొక్కెములు నీటి అంతర్భాగాన మునిగి ఉండి తద్వారా సముద్ర పక్షులకు దొరకకుండా ఉండే విధంగా వేట పరికరము అమరిక.

సామర్థ్యము : నీటి అంతర్భాగములో అమర్చే వివిధ పరికరముల రూపకల్పన ఇంకా పూర్తి కాలేదు కాని అట్టి పరికరములు మిక్కిలి సామర్థ్యము కలిగి ఉంటావి.

ఖర్చు : నీటి అంతర్భాగములో అమర్చే వివిధ పరికరముల కొనుగోలుకు అయ్యే ఖర్చు.

## 3. చేపలకు 'ఎర' పెట్టిన కొక్కెములు ఉండే వేట పరికరము భాగములో సముద్ర పక్షులు చెదిరి పోవడానికి వాడే రిబ్బనుల వాడకము.

ఆశయము : చేపలకు 'ఎర' తయారు చేసిపెట్టిన కొక్కెములు సముద్ర పక్షులకు అందుబాటులో విధంగా నిరోధించాలి ఇట్టి చేపల ఎరపెట్టిన కొక్కెములు సముద్ర పక్షులు తినివేయకుండా ఉండటానికి పక్షులు బెదరగొట్టే రిబ్బనుల లాంటివి వాడవలెను. వీటి డిజైను చేపల వేట చేయు పడవల పరిమాణాన్ని బట్టి, వేటాడే పద్ధతులను బట్టి, వేట చేయు ప్రాంతములకు అనుగుణముగా సమర్థవంతముగా ఉండేట్లు రూపొందించబడును. ఈ రకమైన సాంకేతిక పరిజ్ఞానానికి స్ట్రీమర్ లైన్స్ మరియు టోయంగ్ బోయ్స్(లాగడానికి అనువైన బెండ్లు) ఉదాహరణలు.

సామర్థ్యము : వేటకనుగుణంగా రూపొందించి ఉపయోగించబడిన ఇట్టి పరికరములు మిక్కిలి సమర్థ వంతమైనవని సందర్శన నివేదికలతో కూడిన ఉపాఖ్యానాలు, పరిశోధనలు తెలియజేయుచున్నవి.

ఖర్చు : పక్షులు చెదిరిపోవడానికి ఉపయోగించే రిబ్బను లాంటి పరికరము ఖరీదుకు మరియు దానిని వేట పరికరములకు అమర్చుటకు అయ్యే ఖర్చు.

### 4. 'చేపల ఎర'లు యాంత్రికంగా చేయుట

ఆశయము : వేట పడవను నడిపై పంఖా (Propeller) మరియు పడవ గమనము ద్వారా జరిగే కెరటాల ఉద్భృతి లేనిచోట మరియు సముద్ర పక్షులు బెదిరిపోవడానికి రిబ్బనువాడే పరికరముకొక్కెముల ఎరను కాపాడే విధంగా చేపల ఎరలు సముద్రతలములో విడుదల చేయట.

సామర్థ్యము : సముద్ర పక్షులు బెదిరిపోవడానికి వాడే రిబ్బను లాంటి పరికరము ఉన్న చోట్ల చేప ఎరలు పక్షులకు దొరకకుండా ఉండి నిరాకరిచడానికి, అయితే చేపల ఎరలు యాంత్రికంగా చేయు పనిసామర్థ్యము పక్షులు బెదిరి పోవడానికి వాడే రిబ్బనులు గల గాలము - తాడు పరికరములతోనూ : అట్టిరిబ్బనులు లేని గాలము - త్రాడు తోను విడివిడిగా పరీక్షించి: నిర్ణయించవలసి ఉన్నది.

ఖర్చు : యాంత్రికంగా ఎరను తయారు చేయు యంత్రము కొనుగోలుకు అయ్యే ఖర్చు ఎక్కువగా ఉంటుంది.

### 5. పక్షులు బెదరగొట్టడానికి 'తెర' ను ఉపయోగించుట

ఆశయము : పట్టిన చేపలు పడవలోనికి ఎత్తే సమయములో "చేపలఎర" పెట్టిన కొక్కెముల నుండి సముద్ర పక్షులను దూరముగా ఉంచడానికి 'తెర' ను ఉపయోగించుట.

సామర్థ్యము : పట్టిన చేపలు పడవలోనికి ఎత్తే సమయములో పక్షులను బెదరగొట్టి దూరంగా ఉంచడానికి 'తెర' ఉపయోగించినట్లయితే సముద్ర పక్షులు చేపల ఎరను తినివేయకుండా వుంచవచ్చునని ఉపాఖ్యానాలలో సాక్ష్యములు ఇవ్వబడినవి.

### 6. కృత్రిమంగా తయారుచేసిన ఆకర్షణ 'ఎర'లు

ఆశయము : కృత్రిమంగా తయారుచేసిన 'ఎర'లు తక్కువ 'రుచికరమైనవి' లేదా 'తక్కువ సంఖ్య'లో వాడకము.

సామర్థ్యము : కృత్రిమంగా తయారుచేసిన ఆకర్షణ వస్తువులు ఇంకనూ రూపొందించబడుచున్నందు వలన వీరి సామర్థ్యము పై ఇప్పుడే నిర్ధారించలేము.

ఖర్చు : ఖర్చు వివరములు తెలియదు.

### 7. కొక్కెముల నిర్మాణములో మార్పులు

ఆశయము : 'ఎర' పెట్టిన కొక్కెములపై పక్షులు  చేసినపుడు కొక్కెములకు పక్షులు చిక్కుకునే సంఖ్యను తగ్గించు ఆశయముతో కొక్కెముల డిజైనులో మార్పులు చేయుట.

సామర్థ్యము : కొక్కెముల పరిమాణమును బట్టి ప్రమాదవశాత్తు వాటి బారిన పడే సముద్ర పక్షుల జాతులు నిర్ధారించబడుతాయి. కాని కొక్కెముల డిజైనులో ఏవిధమైన మార్పులు చేయవలసియున్నదో అను అంశముపై అవగాహన అసమగ్రంగా ఉంది.

ఖర్చు : ఖర్చు వివరములు తెలియదు.

**8. శబ్ధ తరంగాల ద్వారా వివరణ**

ఆశయము : గాలము - తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చిక్కుకొనకుండా ఉండేందుకు శబ్ధతరంగాల ద్వారా ధ్వని సంకేతములు అనగా దీర్ఘపౌన: పుణ్యాము, (Fragrency) ఎక్కువ శబ్ధ తీవ్రత, ప్రమాద సూచిక ధ్వనులు వాడుట.

సామర్థ్యము : సముద్రములో కెరటాల ధ్వని హోరు ఎక్కువగా ఉండుట వలన ఈ శబ్ధముల వినికిడి ప్రభావము చూపుటకు ఆస్కారము చాలా తక్కువ మరియు సముద్ర పక్షులు సముద్ర హోరుకు అలవాటుపడి యుంటావి.

ఖర్చు: ఖర్చు వివరములు తెలియదు.

**9. నీరు పిచికారీ చేయు ఫిరంగులు**

ఆశయము : నీటిపై అధిక ఒత్తిడి కల్పించి కొక్కెములు కనిపించకుండా ఉండేవిధంగా నీరు పిచికారీ చేయు ఫిరంగులు వాడుట.

సామర్థ్యము : ఈ పద్ధతి సామర్థ్యము గురించి నిర్ధిష్ఠమైని నిశ్చయములు ఏవీ లేవు.

ఖర్చు : ఖర్చు వివరములు తెలియదు.

**10. అయస్కాంతాల ద్వారా వివరణ**

ఆశయము : కృత్రిమ అయస్కాంత క్షేత్రముల ద్వారా పక్షుల సహజ అయస్కాంత గృహకములను విచలితము చేయుట.

సామర్థ్యము : ప్రయోగాత్మకంగా జరిపిన పరీక్షలలో ప్రభావము కల్పించు సూచనలు కానరాలేదు.

ఖర్చు : ఖర్చు వివరములు తెలియదు.

**III. ఆచరణాత్మక సాధనాలు.**

**1. 'చేపల ఎరలు' కనిపించుట మసక చేయుట (రాత్రి వేళలలో కొక్కెములు అమర్చుట)**

ఆశయము : చీకటి వేళలలో కోక్కెములను అమర్చుట ద్వారా మరియు నీటిలోని ఎరతో తయారుచేసిన కొక్కెములపై వెలుతురు ప్రసారము తగ్గించుట.

సామర్థ్యము : సాధారణ పరిస్థితులలో ఈ పద్ధతి మంచి ప్రభావము కల విధానమని గుర్తింపబడిదిచ కాని వేట చేయు ప్రాంతాలనుబట్టి కాలానుగుణంగా అక్కడ సంచరించే సముద్ర పక్షుల ప్రజాతులను బట్టి సామర్థ్యములో మార్పులుంటాయి. నిండు పున్నమి రోజున ఈ విధానము సామర్థ్యము పూర్తిగా తగ్గిపోతుంది.

ఖర్చు : తక్కువ నిడివిగల గాలము - తాడు చేపల వేట చేయు పడవలు రాత్రి వేళలలో మాత్రమే

వేట నియమము వలన చేపల వేట సామర్థ్యము తగ్గిపోతుంది. తక్కువ ఖర్చుతో వేట పరికరములపై ప్రసరించు కాంతిని క్రమబద్ధీకరించ వచ్చును. ఈ రకమైన సాంకేతిక పద్ధతి వాడుకలో వచ్చినట్లైతే తక్కువ కాలవ్యవధిలో ఎక్కువ చేపల వేట చేయడానికి అవసరమగు మరికొన్ని మార్పులు చేయవలసి రావడము అధిక ఖర్చు చేయవలసి రావడము జరుగుతుంది.

**2. చేపల వేట పడవకు సముద్ర పక్షులకు ఉండే ఆకర్షణ తగ్గించుట**

ఆశయము : చేపల వేట పడవకు సముద్ర పక్షులకు ఉండే ఆకర్షణ తగ్గించుట వలన ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు వేట పరికరములో చిక్కుకొనుటను తగ్గించవచ్చును.

చేపల వేటలో ఏర్పడే చెత్త పదార్థాలు తొలగించే వ్యర్థాలు పడవలనుండి విసిరి వేసినపుడు పక్షులను ఆకర్షించకుండా ఉండేవిధంగా వాటికి హానీ కలిగించకుండే విధంగా సరియైన సమయములలో వదిలి వేయాలి. కొన్ని మారులు కొక్కెములకు తగులుకున్న చేపలు (చేపల వ్యర్థపదార్థాలు, చేపల తలలు, గుల్లజీవుల మాంసము మొదలగునవి.) సముద్రములోనికి పారవేయరాదు. మొలస్కా జాతి చేపల మాంసఖండములు పారవేయవలసి వచ్చినచో  వాటిని పడవకు ఏవైపుగా గాలము - తాడు చేపల వేట పరికరములు వదలబడి ఉన్నవో గమనించి, దానికి అవతల దిశగా (ముఖ్యంగా రాత్రి వేళలలో) పారవేసినచో సముద్ర పక్షులు పడవలవైపు ఆకర్షింప బడవు.

సామర్థ్యము : ఇప్పటి వరకు మొలస్కాజాతి చేపల మాంసఖండములు పారవేయుటకు అవలంభించు చున్న వ్యర్థపదార్థాల విసర్జన ప్రక్రియ సంక్లిష్టమైనది అగుటవలన పరిశోధన ఫలితములు పరస్పర విరుద్ధముగా ఉన్నావి.

ఖర్చు : తక్కువ ఖర్చు అయితే కొన్ని ప్రాంతాలలో మొలస్కాజాతి చేపల మాంసఖండములను సేకరించి సత్వరమే ఒడ్డుకు చేర్చుటకు ఒక ప్రత్యేక పడవను ఉపయోగించడము తక్కువ ఖర్చుతో కూడిన పని   ప్రస్తుతము పడవలో అమర్చి ఉన్న నిలువ సామర్థ్యము పునర్వ్యవస్థీకరించడము వలన అధిక ఖర్చు అవుతుంది.

**3. ప్రాంతాల ద్వారా వివిధ మాసాల్లో విధించిన చేపల వేట నిర్థిష్ఠ కాలము ప్రభావము**

ఆశయము : సముద్ర పక్షుల సంతానోత్పత్తి కాలములో, ఆహార సేకరణ కాలములో, చేపల వేట నిషిద్ధ ము చేసినచో సముద్ర పక్షులు గుంపులు గుంపులగా ప్రమాదవశాత్తు చనిపోవుట తగ్గించవచ్చును.

సామర్థ్యము : చేపల వేట నిషిద్ధ ప్రాంతము, నిషిద్ధ కాలమును నిర్ధారించి అమలు చేయవచ్చును.

(సముద్ర పక్షులు అధికంగా ఆహార సేకరణ చేయు ప్రాంతములలోను పక్షి పిల్లలు చిన్నగా ఉన్నపుడు అవి తల్లి, తండ్రి పక్షుల సంరక్షణ ఉన్న స్థితిలో పెద్ధపక్షులు సంతానోత్పత్తి చేసిన ప్రాంతానికి దూరం గా వెళ్ళవు.) అయితే ఇట్టి సందర్భాలలో చేపల వేట చేయుటకు ఇతర వేట ప్రదేశాలను కేటాయింప వలయును.

ఖర్చు : ఖర్చు వివరములు తెలియదు కానీ ఏదేని ఒక ప్రాంతములో చేపల వేట పై నిషిద్ధము విధించుట వలన పడవ చేపల సామర్ధ్యము తగ్గిపోతుంది.

**4. చేపల వేటలో సముద్ర పక్షులు చిక్కుకొనకుండా ఉండేవిధంగా వేట పర్యవేక్షించే ఆవసరము లేకుండాగానే పరిష్కార మార్గములను సక్రమంగా అమలు చేయుచున్న పడవలకు లైసెన్స్‌లు జారీ చేయుటలో ప్రాధాన్యత.**

ఆశయము : వేట పర్యవేక్షించే అవసరము లేకుండగానే చేపల వేటలో సముద్ర పక్షులు చిక్కుకొన కుండా ఉండే విధంగా పరిష్కార మార్గాలను సక్రమంగా అమలు చేయుచున్న పడవలకు ప్రోత్సాహకాలు.

సామర్ధ్యము : చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చిక్కుకొని చనిపోవుటను తగ్గించుటకు వానిని అమలుచేయు పథకాల అభివృద్ధికి ఇది ఎంతగానో తోడ్పడుతుంది.

ఖర్చు : ఖర్చు వివరములు తెలియదు.

**5. బ్రతికి ఉన్న సముద్ర పక్షులను విడుదల చేయుట.**

ఆశయము : ఎన్నో జాగ్రత్తలు తీసుకొన్నప్పటికి ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు వేట పరికరములలో చిక్కుకొనుట జరుగుతూనే ఉంది. చేపల వేట జరిగే సమయములలో పడవ పై భాగములోనికి బ్రతికి యున్న సముద్ర పక్షులు తీసుకొని వచ్చే విధంగా సాధ్యమైన అన్ని ప్రయత్నాలు చేయాలి వాటిప్రాణాని కి ఏవిధమైన హానీ జరగకుండా వాటికి తగిలియున్న కొక్కెములనుండి పక్షులను వేరు చేసి సముద్ర ములోనికి వదలాలి.

సామర్ధ్యము : గాలము - త్రాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు చిక్కుకొని చనిపోయే సముద్ర పక్షుల సంఖ్యతో పోల్చితే బ్రతికియున్న సముద్ర పక్షులు దొరికే సంఖ్య చాలా పరిమితంగా ఉంది.

ఖర్చు : ఖర్చు వివరములు తెలియదు.

## సొరచేపల సంరక్షణ మరియు నిర్వహణకు అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక

**ఉపోద్ఘాతము:**

1. ఎన్నో శతాబ్దాలుగా సాంప్రదాయ మత్స్యకారులు సముద్ర జలాల్లో సొరచేపల వేట చిరస్థితిగా చేయడమే గాక ఇంకనూ కొనసాగిస్తూనేయున్నారు. ఐతే కొన్ని దశాబ్దాలుగా ఆధునిక సాంకేతిక పద్ధతులు ప్రవేశపెట్టడము వలన దీనికి తోడు దూర ప్రాంతాలలో ఉన్న మార్కెట్లు అందుబాటులోనికి రావడము వలన, అదే విధంగా సొరచేపలు దొరికే క్రొత్త వేట ప్రాంతాలు కనుగొనడము లాంట అంశములు కలిసి సొరచేపల వేట సామర్ధ్యము, పట్టిన చేపల పరిమాణము పెరిగినవి.

2. ఈ విధంగా అధిక పరిమాణములో సొరచేపల పట్టవలన ప్రపంచంలోని వివిధ మహా సముద్రముల లో సొరచేపల సంతతి, జనాభా అంతరించి పోగలదనే సమస్య ఉత్పన్నమైనది. సొర చేపల ప్రత్యుత్పత్తి విధానములలో ఎన్నో ప్రత్యేకతలు ఉండుట వలన పునరుత్పత్తి పైన అధిః పరిమాణములో చేపలు పట్టినపుడు, తిరిగి సంతతి పునరుద్ధింప బడటము ఆలస్యము జరుగుతుంది. (ఎందుకనగా సొరచేపల లో సంతానోత్పత్తి చేయు వయస్సు చాలా ఆలస్యముగా రావడము, చిరుచేపల సహజమరణాల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికి ఉత్పత్తి చేసే చేపపిల్లల సంఖ్య తక్కువగా ఉండటము, సహజంగానే మగ, ఆడ చేపలు మరియు చిన్న, పెద్ద పరిమాణము చేపలు వేరు వేరుగా సంచరించడము, కాలానుగుణంగా ప్రవాసాలు వెళ్ళడము జరుగుతుండడము లాంటి పరిణామాలు)

3. సొరచేపల వేట స్థితిగతులపై అవలంభించే పద్ధతులపై పరిమితంగా సమాచారము లభ్యమగుత్ను దృష్ట్యా అనగా సొరచేపలు పట్టడము పరిమాణము, పట్టుబడి సామర్ధ్యము, పట్టుబడి ప్రాంతాలు, వాణిజ్యపర సమాచారము, అదేవిధంగా సొరచేపల జాతులు, ప్రజాతుల వివరాలు, సొరచేపల రకాలను గుర్తించడము మొ॥లగు జీవసంబంధమైన సమాచారము పరిమితులుగానే లభ్యమగుట వలన, సొంచేపల సంరక్షణ మరియు వాటి నిర్వహణలో అనేకమైన సమస్యలు ఉత్పన్న మవుతున్నవి. సొరచేపల పైపరిసోధన నిర్వహణా అంశములపైఅవసరమైన సమాచారము సేకరణకు సొరచేపల సంతతిపై సమగ్రమైన అవగాహన పొందడానికి సరిపోవు నిధుల అభ్యత అవసరము.

4. ప్రస్తుత అవగాహన ప్రకారము ఏయే సొరచేపల గురించి సమాచారము లభ్యమవుతున్నదో ఇతర చేపల ప్రజాతులతోపాటు సొరచేపల 'బైక్యాచ్' పట్టుబడి జరుగుచున్నదో అటువంటి పట్టుదల సమగ్ర నిర్వహణ సక్రమంగా చేయవలసి ఉంది. కొన్ని సందర్భాలలో ఇది త్వరితంగా చేయవలసిన అవసరము ఉంది.

5. సొరచేపల వేట ప్రాంతాల ప్రవేశ మార్గాలపై అవరోధము సొరచేపల 'బైక్యాచ్' తగ్గించడానికి పట్టిన సొరచేపల సంపూర్ణ వినియోగానికి కావలసిన సాంకేతిక సమాచారము వ్యూహాత్మక - ప్రత్యేక నిర్వహణ ప్రణాళికలను ఇప్పటికే కొన్ని దేశాలు తయారు చేసుకొన్నాయి. కాని సొరచేపలు మహాసముద్రాలలో లభ్యమయ్యే ప్రాంతాలు - సుదీర్ఘ ప్రాంతాలలో ఉంటడము, ఎన్నో సొరపలు ప్రజాతులు కాలానుగుణంగా ప్రవాసాలు వెళ్ళడమ, మొదలగు అంశముల వలన సొరచేపల సమగ్ర నిర్వహణ ప్రణాళికల రూపకల్పన అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాల సహాయ సహకారాలు కావలసియున్నది.
ఈ సొరచేపల పెట్టుబడి అంశముపై ఇంతవరకు అంతర్జాతీయ నిర్వహణ విధానాలు పరిమితంగానే ఉన్నవి.

6. " ఇంటర్ అమెరికన్ ట్రాపికల్ ట్యూనా కమీషన్" ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఫర్ ది ఎక్స్ప్లోరేషన్ ఆఫ్ ది సీస్", " ది ఇంటర్నేషనల్ కమీషన్ ఫర్ ది కన్సరేషన్ ఆఫ్ అట్లాంటిక్ ట్యూనాస్" "ది నార్త్ - వెస్ట్ అట్లాంటిక్ ఫిషరీస్ ఆర్గపైజేషన్" " ది సబ్ - రీజనల్ ఫిషరీస్ కమీషన్ ఆఫ్ వెస్ట్ ఆఫ్రికన్ స్టేట్స్ " " ది లాటిన్ అమెరికన్ ఆర్గనైజేషన్ ఫర్ ఫిషరీస్ డెవలప్మెంట్ " " ది ఇండియన్ ఓషన్ ట్యూనా కమీషన్ " , "ది కమీషను ఫర్ ది కన్సర్వేషన్ ఆఫ్ సౌత్ బ్లూఫన్ ట్యూనా " మరియు " ది ఓషినిక్ ఫిషీరీస్ ప్రోగ్రామ్ ఆఫ్ ది ఫసిఫిక్ కమ్యూనిటి" లాంటి సంస్థలు తమ సభ్య దేశాలనుండి సొరచేపల సమాచార సేకరణ గురించి మరియు కొన్ని సందర్భాలలో వాటి సంతతిపై అవగాహన, మదింపు గురించి ప్రాంతీయ గణాంక నిధిని (Data base) అభివృద్ధి చేయడం జరిగింది.

7. సొరచేపలు అధిక పరిమాణములో పెట్టుబడి జరుగుతున్న దృష్ట్యా, వాటి సంతతి, జనాభాపై వ్యతిరేక ప్రభావము ఏర్పడే ప్రమాదము ఉన్నందు వలన, మార్చి 1997లో జరిగిన ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థవారి ఫిషరీస్ కమిటీవారి 22వ మహాసభలో ఒక ప్రతిపాదన తేబడింది. ఈ ప్రతిపాదనలో ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థవారు ఒక నిపుణుల సలహా కమిటీ ఏర్పాటు చేయవలెనని బడ్జెట్ కేటాయింపులు లేకున్ననూ, నిధులు సమకూర్చవలెనని తద్వారా సొరచేపల సంరక్షణ మరియు సక్రమ నిర్వహణకు ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి తదుపరి జరిగే ఫిషరీస్ కమిటీ సమావేశములో దాని సమర్పించవలెనని పేర్కొనబడింది.

8. 23నుండి 27 ఏప్రిల్ 1998 4తేదీలో టోక్యో నగరములో జరిగిన " సొరచేపల సంరక్షణ మరియు నిర్వహణ" అంశముల గురించిన కార్యాపేక్ష సంఘము సమావేశములోను, 26నుండి 30 అక్టోబరు 1998 లో రోమ్ నగరములో జరిగిన చేపల పెట్టుబడి సామర్థ్యము పెంపుదల, సొరచేపలు గాలము - తాడు చేపలవేటలో ప్రమాదవశాత్తు చిక్కుకొని చనిపోవుటను తగ్గించడము గురించి చర్చించిన సమావేశములోను దానికి ముందస్తుగా 22 నుండి 24 జులై 1998 తేదిలలో రోమ్ నగరములో జరిగిన ముందస్తు సన్నాహక సమావేశములో కలసి సొరచేపల సంరక్షణ మరియు సమగ్ర నిర్వహణకు ఒక అంతర్జాతీయ ప్రణాళిక రూపొందించబడింది.

9. ఈ సొరచేపల సంరక్షణ మరియు నిర్వహణపై రూపొందించిన అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక లో ఇందులో ప్రణాళిక స్వభావము, ఆశయాలు, పరిమితులు, మూలసూత్రాలు, ఉద్దేశ్యాలు మరియు కార్యాచరణకు కావలసిన విధానాలు. (అనుబంధములతో కూడి) మొదలగు అంశములు పొందుపరచ బడినవి.

---

4.సూచిక. ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థ వారు 23-27 మార్చి, 1998 తేదీలలో టోక్యో నగరములో సొరచేపల సంరక్షణ మరియు సక్రమ నిర్వహణపై ఏర్పరచిన కార్యాపేక్ష సంఘము వారి నివేదిక ఫిషరీస్ రిపోర్టు నెం.583)

5. సూచిక: 22- 24 జులై తేదీలలో రోమ్ నగరములో చేపలవేట సామర్థ్యము, సక్రమ నిర్వహణ, సొరచేపల సంరక్షణ మరియు నిర్వహణ, గాలము - తాడు చేపల వేటలో ప్రమాదవశాత్తు సముద్ర పక్షులు చనిపోవుట తగ్గించు ఉద్దేశ్యములతో సంప్రదింపులకు జరిగిన సన్నాహక ముందస్తు సమావేశమునకు సంబంధించిన నివేదిక. (FAO) ఫిషరీస్ రిపోర్టు నెం.584)

**ప్రణాళిక స్వభావము, పరిమితులు:**

10. ఇది సొరచేపల సంరక్షణా నిర్వహణ గురించి ఐచ్ఛికమైన అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక: భాధ్యతాయుత చేపల వేట ప్రవర్తన నియమావళి ఆర్టికల్ 2 (d) పరిమితులకు లోబడి ఇందులో అంశములు విపులీకరించబడినవి. ప్రవర్తన నియమావళి, ఆర్టికల్ (3)లో ఈ ప్రచురణ వివిధ అంతర్జాతీయ చట్రములకు గల సంబంధాన్ని వాటి అన్వయము ఆచరణలకు సంభందించిన అంశములు ఆయా దేశములవారు  అమలు చేయుటకు ప్రోత్సహించబడినది.

11. ఈ ప్రచురణలో ప్రయోగించిన పదము “సొరచేప” అనగా అన్నీ రకాల సొరచేపలు, టేకుచేపలు, రేచేపలు, ఖిమరా చేపల జాతులు ప్రజాతులు పొందుపరచబడినవి. (వీటి తరగతి : ఖాండ్రిక్తిస్) “సొరచేపల వేట” అను పదము ప్రధానంగా జరిగే సొరచేప వేట బైక్యాచ్ వాణిజ్యపరంగా గాని, వినోదమునకు గాని వేరే ఇతర సొరచేపల వేటలైన గాని పొందుపరచబడినవి.

12. సొరచేపల అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక ఉదేశ్యిత, ఉదశ్యితముకానీ సొరచేపలపెట్టుబడుల కు సంబంధించియున్నది.

**మార్గదర్శక సూత్రాలు:**

13. పాల్గొనుట: చేపల ప్రజాతులు లేదా సంతతులు చనిపోవుటకు కారణహేతువు లైన దేశాలు, వాని నిర్వహణలో కూడా పాల్గొనవలసియున్నది

14. సంతతి సమస్థితిగా ఉంచుట: నిర్వహణ మరియు పరిరక్షణకు ఉద్దేశింపబడిన వ్యూహాత్మక ప్రణాళి కలు, ముందు జాగ్రత్త చర్యలతో కూడినవై ఆయా జాతుల చేపలు చనిపోవుటను తగ్గించుతూ వాటి సమస్థితిని కొనసాగించే విధంగా ఉండాలి.

15. పోషణకు మరియు ఆర్ధిక - సామాజిక అంశాలకు సంబంధించిన విచారణలు:

ఆహారపు కొరత ఉన్నకొన్ని దేశాల్లో సొరచేపలు, ఆయా దేశాల ప్రజలు సాంప్రదాయకంగా ప్రధాన ఆహా రముగాన, ఉపాది మరియు ఆదాయము వనరులగా ఉపయోగపడుతున్నవనే అంశాన్ని నిర్వహణ మరి యు సంరక్షణలకు ఉద్ధేశ్యాలు మరియు వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందించునపుడు గుర్తించుకొనవలసిన మఖ్యాంశము. అందువలన సంబంధిత దేశాలలో సొరచేపల పట్టుబడి సమస్థితి స్థాయిలో కొనసాగుటకు దోహదపడుతూ అక్కడి ప్రజలకు కావలసిన ఆహారము, ఉపాధి, మరియు ఆదాయము మార్గ ములుగా కొనసాగుటకు తోడ్పడే ప్రణాళిక రూపొందుతుంది

6.సూచిక: ఈ ప్రచురణలో 'దేశము' అను పదము ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థ అనుబంధ సభ్యదేశాలకు, సభ్యులు కాని దేశాలకు, అదేవిధంగా చేపలవేట చేయు “ఎంటీటీస్” కూడా అవసరమైన మార్పులతో (Mutalis Mufandis) అనువర్తిస్తుంది.

**ఉద్దేశ్యము:**

16. సొరచేపల - అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక ఉద్దేశ్యాలతో సొరచేపల సంరక్షణ, నిర్వహణ అంశములు పొందుపరచడమే కాక వాటిసంతతి దీర్ఘకాలికంగా ఈ సమస్థితిని కొనసాగించే దిశగా తోడ్పడవలయును.

**అమలుచేయు విధానము:**

17. ఈ సొరచేపల అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక ఆయాదేశాలు స్వయంగా కానీ, విదేశీ పడవల సహాయముతో గానీ, తమ జిల్లాల్లో సొరచేపలవేట చేయుచున్న లేదా మహాసముద్రములల్లో వేట చేయుచున్న అన్ని దేశాలకు వర్తిస్తుంది.

18. ఏ దేశాలలో వారి పడవలు సొరచేపలు పట్టుటకు ప్రత్యేకంగా వేట కొనసాగిస్తున్నారో లేదా సాధారణంగా చేపల వేట చేయు పడవలవేటలో సొరచేపలు పట్టుబడి జరుగుతున్నట్లయితే ఆయా దేశాలు తప్పని సరిగా సొరచేపల సంతతి సంరక్షణ మరియు నిర్వహణల గురించి ఒక జాతీయ కార్యాచరణ ప్రణాళిక రూపొందించవలెను.(SharkPlan) ఈ సొరచేపల ప్రణాళిక (SharkPlan) లో 'A' అనుబంధము పట్టికలోని అంశాలు తెలియపరచడమైనది. ప్రాంతీయ మరియు ఉపప్రాంతీయ మత్స్య నిర్వహణ సంస్థల అనుభవాలను అనుగుణంగా ఉన్నంత మేరకు పయోగించుకుంటూ Shark Plan రూపొందించుకోవాలి

19 SharkPlan రూపొందించడము, అమలుచేయడుము మరియు మదింపు చేయడము అన్నీ దేశాల భాధ్యత

20. 2001 సంవత్సరములో జరిగే ఫిషరీస్ కమిటీ సమువేశములోగా Shark Plan తో అన్ని దేశాల వారు సంసిద్ధులై ఉండాలి.

21. ప్రతి దేశము తమ జలవనరులలో సొరచేపల సంతతి సొరచేపల వేటకు అనువైన స్థాయిలో అభివృద్ధి చెందినది, లేనిది అను అంశముపై క్రమబద్ధముగా మదింపు చేస్తూ ఉండాలి బాధ్యతాయుత చేపలవేట ప్రవర్తన నియమావళికి చెందిన ఆర్టికల్ 6.13 మార్గదర్శకంగా ఈ సంతతి మదింపు జరుగుతూఉండాలి. తమదేశాల సొరచేపల ప్లానులో ఈ అంశములపై నివేదిక సమర్పించాలి, అనుబంధము-B ఈ సొరచేపల మదింపుపై నివేదికలో పొందుపరచిన అంశముల జాబిత ఇవ్వబడినది. సాగే సర్వే గణాంక వివరాలు, వాణిజ్య పరంగా లభ్యమయ్యే వివరాలు, ప్రజాతులను సరిగా నిర్ధారించే వివరాలు తుది ఫలితంగా సొరచేపల ప్రజాతుల అభివృద్ధి అంశములు ఈ మదింపు నివేదిక ముఖ్యాంశాలు. ఆయా దేశాలు తాను సేకరించిన గణాంకములు, అనుగుణమైన సమాచారమును ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థకు సంబధిత ప్రాంతీయ, ఉపప్రాంతీయ సంస్థలకు అందజేయడము మరియు సమన్వయ పరచిన రూపురేఖలు గల చర్చలు ఎంతో ఉపయోగపడాలి దేశ సరిహద్దులు దాటి జరిగేవేటలో స్ట్రాడ్లింగ్ మిక్కిలిగా ప్రవాసము చేయు ప్రాంతాల్లో మహా సముద్రాల్లో సొరచేపల సంతతి మదింపుకు విభిన్న దేశాలు తమ గణాంక వివరము లను అందజేస్తూ అంతర్జాతీయంగా సహాయ సహకారాలను ఎల్లప్పుడూ అందజేయాలి.

**22.** 'Shark Plan ' ఉద్ధేశ్యాలు

- ప్రత్యేకంగా సొరచేపలకు ఉద్ధేశించిన చేపలవేటలో ఇతర చేపలవేటలో సొరచేపలు పట్టుబడ టము జరుగుతున్నప్పటికి సొరచేపల సంతతి సమస్థితిని ధృవీకరించుకోవడము.
- జీవ సంబంధంగా సంతతి సమస్థితిని పరీక్షిస్తూ సహేతుకమైన దీర్ఘకాలిక ఆర్థిక ప్రయోజనా లను దెబ్బతీయకుండా ఉండేందుకు సొరచేపల జనాభాకు ఏర్పడుతున్న ప్రమాదాలు మది ంపుచేయుట వాటికి కీలకమైన ఆవాస ప్రాంతాలను గుర్తించి సంరక్షించడము వీటనన్నిటి ని దృష్టిలో పెట్టుకొని తదను గుణమైన వేటపద్ధతులను మాత్రమే అమలు చేయడము.
- ఏసొరజాతి చేపల ప్రజాతులు అంతరించిపోయే ప్రమాదస్థాయికి చేరినవో లేదా, ఆస్థితికి స మీపములో ఉన్నవో గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టడము.
- దేశములోను, అంతర్జాతీయంగాను పరిశోధన, నిర్వహణ మరియు విధ్యా భోధన మొదలగు ప్రోత్సాహకాలకు పరిమితుల చట్టము లోబడి లబ్ధిదారులందరు సమన్వయముతో సంప్రదిం పులు జరపడానికి ఒకముసాయదా పత్రము రూపొందించుకొని క్రమేణా మెరుగు పరుచుకోవా లి. ప్రమాదవశాత్తు సొరచేపలు పట్టుబడి జరిగే వృధాగా పోవుటను కనీసస్థాయికి తగ్గించాలి.
- జీవవైవిధ్యము పరిరక్షిస్తూ పర్యావరణ సమతుల్యము కాపాడుతూ వాటి నిర్వహణ విధులను మెరుగు పరుచుటకు తోడ్పాటు.
- బాధ్యతాయుత చేపలవేట ప్రవర్తన నియమావళిలోని ఆర్టికల్ 7.2.2(9) కి అనుగుణంగా సొరచేపల వేటలో వ్యర్ధపదార్ధాలు, విసర్జితాలు, కనీసస్థాయికి తగ్గించడము.
- చనిపోయన సొరచేపలు పూర్తిగా వినియోగించడము
- ప్రత్యేకంగా ఒకప్రజాతిని ఉద్ధేశ్యించి జరిపే చేపలవేట విధానాలను ప్రోత్సహిస్తూ వాటిని మ రింత మెరుగుపరచడము వేట పరిమాణముపై పూర్తి గణాంక వివరాల సేకరణ మరియు సొరచేపల పట్టుబడిపై మదింపు సమీక్షలు.
- ప్రజాతిపరంగా జీవసంబంధ మరియు వాణిజ్యపర అంశములతో విభిన్న జీవుల ప్రాధాన్యత లు గుర్తించడము మరియు నివేదించడము.

**23.** కనీసము నాలుగు సంవత్సరములకు ఒకసారి SharkPlan అమలుచేయు దేశాలు క్రమంగా దీని అమలు తీరుపై సమీక్షించుకోవాలి. తద్వారా తక్కువ ఖర్చుతో సమర్ధవంతమైన వ్యూహాత్మక చర్యలు గ్రహింపబడి సామర్ధ్యము పెంపొందుతుంది.

**24.** Shark Plan

తమ దేశమునకు అవసరము లేదని భావించిన దేశాలు కూడా, క్రమపద్ధతిలో వారి దేశీయ జలాల్లో చే పలవేటలో వస్తున్న మార్పులను పరిశీలించాలి. వారు కనీసము చేపలవేట పరిమాణము, వేట ప్రాంతా లు మరియు వాటి వాణిజ్యము అంశములపై గణాంక వివిరాలు తప్పని సరిగా సేకరించాలి.

**25.** అంతర్జాతీయ చట్టాల పరుదులకు లోబడి ఆయాదేశాల శక్తి సామర్థ్యాలు చట్రముగా నియమించు కొని ప్రాంతీయ ఉపప్రాంతీయ మత్స్య సంస్థల మధ్య సహకారము ఇతర విధముగా కూడా సహకరించ డానికి కృషిచేయాలి. తద్వారా సొరచేపల సంతతి సమస్థితి కొనసాగడమేగాక ఉపయుక్తమైన, అనుగుణమైన ప్రాంతాల /ఉపప్రాంతాల వారీగాShark Plan రూపొందించడానిఀ తోడ్పడుతుంది.

**26.** రెండుకానీ అంతకంటే ఎక్కువగాని  దేశాలు తమదేశ సరిహద్దులు దాటిగాని, స్ట్రాడ్లింగ్ తో గానీ ఎక్కువ దూరము ప్రవాసము చేసే సొరచేపలుగానీ, మహాసముద్రములో వేట చేయుటగాని జరుగుచు న్నచో సంబంధిత దేశాలు సంరక్షణ మరియు సంతతి నిర్వహణ చర్యలు సమర్థవంతముగా నిర్వహించేందుకు కృషిచేయాలి.

**27.** ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థ సహాయ సహకారాలతో మరియు అంతర్జాతీయంగా పరిశోధన శిక్షణ, సమాచార పత్రములు రూపొందించుట విద్యా భోధనల గురించి విజ్ఞనము సేకరించుట మొదలగు అంశముల గురించి ఆయా దేశాలు ప్రత్యేకంగా కృషిచేయవలసియున్నది.

**28.** ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థవారికి భాధ్యతాయుత చేపలవేట - ప్రవర్తన నియమావళిపై ప్రతి రెండు సంవత్సరములకు ఒక్కసారి ఇచ్చే నివేదికలో తమదేశములో Shark Plan గురించిసొరచేపల వేట గణాంకాలు మదింపుపై  ప్రగతి మెరుగుపరచడము మరియు అమలు పరచడముపై ఈ అంశములు పొందుపరచాలి.

**ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థ పాత్ర (ప్ర.ఆ.వ్య.సంస్థ.)**

**29.** సొరచేపల అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక అమలు చేయుటకు మరియు Shark Plan తయారు చేయుటకు, ఆయా దేశాలకు, ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థ వారు వివిధ సమావేశములలో తీసుకొన్న నిర్ణయములకు అనుగుణంగాను ప్ర.ఆ.వ్య.సంస్థ. సాధారణంగా అమలు చేయుచున్న కార్యక్రమాల పరిధికి లోబడి కావలసిన చేయూత ఇవ్వవలెను.

**30.** ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థవారు వివిధ సమావేశములలో తీసుకున్న నిర్ణయముల కు అనుగుణంగా ఆయా దేశాల వారు SharkPlan  రూపొందించుకొని అమలు పరుచుటకు కావలసి న చేయూత ఇవ్వాలి ఇది ఇంతకు మునుపే ఆయా దేశాలలో అమలు జరుగుతున్న సాంకేతిక సహాయ ప్రాజెక్టుల సాధారణ నిధుల లభ్యతను బట్టి మరియు ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థకు ఈ పథకము క్రింద ఇచ్చిన ప్రత్యేక బడ్జెట్   కేటాయింపుల ద్వారాగాని నిధులు సమకూర్చవ లెను. ఆయా దేశాలకు కావలసిన సాంకేతిక నిపుణుల జాబితాను సమకూర్చడము, వారికి SharkPlan రూప కల్పనకు కావలసిన సాంకేతిక సహకారాన్ని అందించడము  ప్ర.ఆ.మ.వ్య. సంస్థ వారు చేయ   వలసిన పనులు.

**31.** సొరచేపల అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక అమలులో జరుగుతున్న ప్రగతిని ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థవారి కమిటీ ఆన్ ఫిషరీస్ ద్వారా ప్రతి రెండు సంవత్స రములకు ఒకసారి నివేదిక సమర్పించవలెను.

**అనుబంధము A**

## Shark Plan రూపొందించే అంశముల గురించి సలహాలు

**(i) గత పరిస్థితి :**

సొరచేపల గురించి ఉన్న అవగాహన, సొరచేపల పట్టుబడికి ఉపయోగించే పద్ధతులు మొదలగు విషయాల గురించి ముఖ్యంగా క్రింద పేర్కొన్న అంశములపై సరియైన అవగాహన లేనట్లయితే సొరచేపల సంరక్షణ నిర్వహణలో పలు సమస్యలు ఉత్పన్నమవుతాయి.

- వర్గీకరణకు సంబంధించిన సమస్యలు.
- సొరచేపల పట్టుబడి గురించి వేట సామర్ధ్యము గురించి.. వేట ప్రాంతాల గురించి అసంపూర్ణమైన గణాంకములు.
- చేపల వేటలో వచ్చిన సొరచేపల గుర్తింపులో ఇబ్బందులు.
- జీవ సంబంధమైన, పర్యావరణ సంబంధమైన, అసంపూర్ణమైన గణాంకాలు.
- సొర చేపలపై పరిశోధన మరియు నిర్వహణకు కావలసిన నిధుల లభ్యత లేకపోవడము.
- సొర చేపల వేటలో దేశసరిహద్దులు మారి వేట చేయు సంధర్భాలలో స్రాట్రడింగ్‌లో దూరప్రాంతాలకు ప్రవాసము వెళుతున్నపుడు మహాసముద్రములో వేట జరిగేటప్పుడు వేట సమాచారము సేకరణలో సమన్వయము చాలా తక్కువగా ఉండటము.
- విభిన్న చేపల జాతులు పట్టుబడి జరిగే వేట విధానాల్లో సొరచేపల నిర్వహణ లక్ష్యాలను సాధించడంలో ఉండే ఇబ్బందులు.

(II) Shark Plan లో విషయాలు

ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థవారు రూపొందుచున్న సొరచేపల సంరక్షణ మరియు నిర్వహణ అంశములపై సాంకేతిక మార్గదర్శక సూత్రాలలో SharkPlan ఏవిధంగా రూపొందించాలి మరియు అమలుపరచవలెనో అను రెండు అంశములపై వివరింపబడినది. ఈ క్రింది అంశములపై మార్గదర్శకత లభిస్తుంది:

- మదింపు చేయడము.
- గణాంక వివరాల సేకరణ మరియు విశ్లేషణ.
- పరిశోధన.
- మానవ సామర్ధ్యము పెంపొందించుట.
- నిర్వహణ చర్యలు అమలుపరచుట.

Shark Plan లో ఉండవలసిన అంశములు.

A. ప్రస్తుతము ఉన్న పరిస్థితి గురించి వర్ణన.

- సొరచేపల సంతతి, జనాభా.
- సొరచేపలకు అనుగుణంగా ఉన్న ఇతర చేపల సంతతి.
- నిర్వహణ అంశముల చట్రము, దాని అమలు విధానము.

B. Shark Plan ఉద్దేశ్యాలు

C.ఈ ఉద్దేశ్యాలు సాధిచడానికి వ్యూహాత్మక ప్రణాళిక ఇట్టి Plan లో పొందుపరచవలసిన అంశములు ఉదాహరణకు క్రిందనీయబడినవి

- సొరచేపల సంతతి, జనాభా ఎక్కువగా ఉన్న వేట ప్రాంతాలకు చేపల వేట పడవల ఆగమనముపై ఉన్న నియంత్రణలు తెలుసుకోవాలి.
- ఏ సొరచేపల వేట పరిమాణము సమస్థితి దీర్ఘకాలిక ప్రతిపాదికను కొనసాగించుట సాధ్యము కాదో అచ్చట వెంటనే సొరచేపల వేట సామర్ధ్యాన్ని తగ్గించాలి.
- పట్టుబడిన సొరచేపలనన్నింటిని సరిగా ఉపయోగించాలి.
- సొరచేపల పట్టుబడి గణాంక వివరాలు సేకరించి మదింపు చేయాలి.
- సొరచేపల జాతులు, ప్రజాతుల నన్నింటిని గుర్తించే విధంగా సంబధిత వ్యక్తులకు శిక్షణ నిర్వహించాలి.
- అంతగా పరిజ్ఞానము లేని సొరచేపల జాతులు, ప్రజాతులపై పరిశోధన ప్రోత్సహిస్తూ తగు విధంగా సౌకర్యాలు కల్పించాలి.
- వివిధ ప్రజాతులుకు చెందిన సొరచేపలను ఏవిధంగా ఉపయోగిస్తున్నారో వాణిజ్య పరంగా వాటి ప్రాధాన్యతను తెలుసుకోవాలి. నిర్వహణ పధ్ధతులలో ఏవేవీ మార్పులు చేయవలసినవి.

**అనుబంధం B**

## సొరచేపల మదింపు నివేదికలో సమకూర్చవలసిన అంశములపై సలహాలు.

సాధారణంగా సొరచేపలను ముద్రింపు నివేదికలో ఈ క్రింది అంశములను తప్పని సరిగా పొందుపర చాలి.

- గతములో మరియు ప్రస్తుత ప్రవృత్తులు (Trends)
    - సామర్ధ్యము: ఏచేపల వేటకై ఉద్ధేశింపబడినదో దాని వేట సామర్ధ్యము తదితర చేప ల వేట సామర్ధ్యముమరియు అన్ని రకాల చేపలు కలిపి వేట సామర్ధ్యము.
    - ఉత్పత్తి: భౌతికంగా (పరిమాణము) మరియు విలువ.
- **సంతతి ప్రస్తుత స్థితి.**
- ప్రస్తుత  నిర్వహణ చర్యలు.
    - చేపల వేట ప్రాంతాలకు ఆగమన క్రమబద్దీకరించడం.
    - సాంకేతిక చర్యలు (బైక్యాచ్ తగ్గుదలకు చర్యలు, సంరక్షక కేంద్రాలు, వేట నిషిద్ధ కాలములు మొదలగునవి.)
    - ఇతరములు.
    - మదింపు నియంత్రణ మరియు పర్యవేక్షణ.
    - సమర్ధవంతమైన నిర్వహణ చర్యలు.

# చేపల వేట సామర్థ్యము నిర్వహణపై అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక

**ఉపోద్ఘాతము :**

1. ప్రపంచ వివిధ భాగాల్లో చేపల వేట చేయవల్సిన సామర్థ్యమును మించి వేట జరుగుతున్నందున, భాధ్యతాయుత చేపల వేట ప్రవర్తన నియమావళిని మరియు చేపల సంతతి సమస్థితిగా కొనసాగించే ప్రధాన ఉద్దేశ్యముల దృష్ట్యా ఇది నానాటికి పెరుగుతున్న సమస్యగా ఏర్పడింది. సామర్థ్యమును మించి చేపల వేట జరుగుతున్నందున పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అందులో ముఖ్యం గా పేర్కొనదగినవి అధిక పరిమాణాలలో వేట కొనసాగించడానికి కారణముగాను, సముద్ర మత్స్యసంత తి క్షీణించి పోవడానికి, సముద్రములో ఉత్పత్తి అయ్యే విభిన్న ఆహార పదార్థాల ఉత్పత్తి సామర్థ్యము పైవిభిన్న జీవుల ఆర్థిక విలువ గణనీయంగా వ్యర్థమవడము జరుగుతున్నది.

2. వివిధ దేశాలు చేపల వేట ప్రవర్తన నియమావళిని అనుసరించి పరిమితికి మించి చేపల వేట జరగకుండా నిరోధక చర్యలు తీసుకోవడము, అధిక సామర్థ్యాన్ని తగ్గించడము చేయాలి. సముద్ర వనరులలో చేపల వేట సమస్థితిలో ఉండేందుకు నిర్ణయించిన చేపల వేట సామర్థ్య ప్రకారము చేపల వేట కొనసాగించాలి.

3. 1997 వ సంవత్సరము చివర జరిగిన సమావేశాల్లో కమిటీ ఆన్ ఫిషరీస్ వారు ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థ వారిని చేపల వేటచేయు సామర్థ్యము అంశముపై దృష్టి సారించవలసిన దిగా కోరినారు. 15 నుండి 18 ఏప్రిల్ 1998 తేదిలలో ప్ర. ఆ. మ. వ్య. సంస్థవారు లాజొల్లా నగరము యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో చేపల వేట చేయు సామర్థ్యము నిర్వహణ అంశముపై కార్యాపేక్ష సంఘము సమావేశము నిర్వహించినారు. ఆ తదుపరి ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థ 26-30 అక్టోబరు 1998 తేదీలలో రోమ్ నగరములో చర్చలు నిర్వహించినారు దీనికి ముందు 22-24 జులై 1998 తేదీలలో సన్నాహక ముందస్తు సమావేశాలు జరిగినవి.

**విభాగము- I అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక స్వభావము పరిమితులు:**

4. ఈ అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక స్వచ్చందమైనది. బాధ్యతాయుత చేపల వేట ప్రవర్తన నియమావళి ఆర్టికల్ 2 (d) లో పేర్కొన్న అంశము చ్రట పరిమితులకు లోబడి ఇది విపులీకరించ బడినది. ప్రవర్తన నియమావళి ఆర్టికల్ (3) లో అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక వివరించడము దాని ఆచరణాత్మక ముఖ్యాంశాలు మరియు ఇతర అంతర్జాతీయ సంస్థలతో నెలకొల్పవలసియున్న సం బంధాల గురించి పేర్కొనబడింది.

5. అన్ని దేశాల వారు ప్రవర్తన నియమావళిని అమలుచేయుటకు తెలిపిన సన్నద్ధత ఆధారంగా ఈ పత్రము తయారు చేయబడినది వివిధ దేశాలవారు ప్రాంతీయ మత్స్య సంస్థలు ఈ పత్రములోని

---

7. సూచిక : ఈ పత్రములో 'దేశము' అనగా ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థ సభ్యులు గా, సభ్యుల కానివారు గాని అదేవి ధంగా దేశములు కాని ఇతర 'మత్స్య సంబంధ వ్యవస్థ' లకు అవసరమైన మార్పులలో వర్తిస్తుంది.

8. ఈ పత్రములో 'ప్రాంతీయ' పదము ఉపప్రాంతీయ సంస్థలకు కూడా వర్తిస్తుంది.

అంశములను అంతర్జాతీయ న్యాయపరమైన అంశములు, ఆయా దేశాల / సంస్థల సమర్ధత అను అంశాల చట్ర పరిధికి లోబడి అన్వయిస్తూ అమలు చేయాలి.

6. ఈ అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళికలో చేపల సంరక్షణ మరియు సమస్థితిలో వాటి సంతతి నిర్వహణ అను ముఖ్యాంశములు పొందు పరచబడినవి.

**విభాగము -2 ఉద్దేశ్యాలు మరియు ప్రధాన అంశాలు:**

7. వివిధ దేశాలు మరియు ప్రాంతీయ మత్స్య సంస్థలు అమలు చేసే అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక 2003 సంవత్సరము నాటికి, అధమ పక్షములో 2005 సంవత్సరము దాటకుండా, సమర్ధవంత ముగా అందరికీ సమన్యాయంగా మరియు పాదదర్శకమైన రీతిలో చేపల వేట సామర్థ్యము పెంపొం దించుటకు ప్రపంచ వ్యాప్తంగా అమలు జరిగేలా చూడవలసియున్నది.

8. పైన పేర్కొన్న ఉద్దేశ్యాలను సాధించాలంటే ఈ క్రింది పేర్కొన్న నాలుగు ముఖ్యమైన వ్యూహాత్మక అంశములపై తగు చర్యలు తీసుకోవలసియున్నది.

i. ప్రపంచ వ్యాప్తంగా ప్రాంతీయంగా, జాతీయంగా వారివేటచేయు సామర్ధ్యమును (Capacity) మదింపు చేసి చేపల వేట పర్యవేక్షణ గురించి వారి క్షమత (Capability) ని మెరుగుపరచడము.

ii. సమర్ధవంతముగా చేపల వేట సామర్ధ్యమును నిర్వహించే రీతిలో జాతీయ ప్రణాళికలను రూపొం దించి మరియు అమలుపరచడము అంతేకాక త్వరితంగా పరిష్కరించవలసియున్న తీర ప్రాంత మత్స్యసంబంధ విషములపై అతిత్వరగా చర్యలు తీసుకోవడము.

iii. ప్రాంతీయ మత్స్య సంస్థలను బలోపేతము చేయడము, ప్రాంతీయంగా మరియు ప్రపంచ వ్యాప్తంగా చేపలవేట సామర్ధ్యము మెరుగుపరచుట నిర్వహణల గురించి సంబంధిత చర్యలు తీసుకోవడము.

iv. సరిహద్దులు దాటి జరుచున్న చేపలవేట,(Straddling)దూర ప్రాంతాలకు ప్రవాసమువెళ్ళడము, మహాసముద్రములలో వేటలాంటి సందర్భాలలో త్వరితగతిన తీసుకొనవలసిన అంశములపై అతి త్వరగా చర్యలు తీసుకొనడము. అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక అమలు వేగపరచడానికి అవగాహన పెంపొందించడానికి, విధ్యా భోధనకు, అంతర్జాతాయ స్థాయిలో సాంకేతిక సమాచారములో సహాయ మరియు సమన్వయము సాధించడానికి పైన పేర్కొన్న వ్యూహాత్మక అంశములు ప్రశంశాత్మక పాత్ర నిర్వహిస్తాయి.

9. బాధ్యతాయుతమైన చేపల వేట ప్రవర్తన నియమావళిని అనుసరించి చేపలవేట సామర్థ్యము నిర్వహించబడుతూ ఈ క్రింద పేర్కొన్న ముఖ్యాంశములు మరియు ఆచరణలు కూడా పరిగణలోనికి తీసుకోవాలి.

i. పాల్గొనుట : అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక ఆయా దేశాలు ప్రత్యక్ష్యంగా కానీ, లేదా ఇతర దేశాల సహకారముతో గాని, ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థ సహకారము తో పనిచేయు సంబంధిత ప్రభుత్వేతర సంస్థలతోగానీ, ప్రాంతీయ మత్స్య సంస్థలతో గానీ, అమలు చేయవచ్చును. ఆయా దేశాలు మరియు సంబంధిత ప్రాంతీయ మత్స్య సంస్థలకు ప్రణాళిక అమలు చేయుటకుమరియు వారు అమలు చేయుటకు తీసుకున్న చర్యలను ప్రపంచ ఆహర మరియు వ్యవసాయ సంస్థకు తెలుపుటకు సిద్ధముగా ఉన్నారో వారిని ప్రోత్సహించడము జరుగుతుంది. ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థ దీని ఆచరణ గురించి క్రమము తప్పకుండా కావలసిన సమాచారము అందించగలదు.

ii. దశలవారిగా అమలు చేయుట జాతీయ మరియు ప్రాంతీయంగా చేపలవేట సామర్థ్యముపై సక్రమ నిర్వహణకు చేసే ప్రణాళిక మూడు దశలుగా నిర్వహింపవలెను మదింపచేసి కీలక అంశములను నిర్ధారించడము (2000 సంవత్సరము పూర్తిఅగు వరకు ప్రాథమిక విశ్లేషణ పూర్తిచేయాలి) నిర్వహణ అంశములను మమైకలము చేసుకొనడము(ప్రాథమికదశ పనులు2002 సంవత్సరము లోగా పూర్తి చేయాలి ) మరియు దఫదఫాలుగా కాలానుగుణంగా అంచనాలు మదింపుచేస్తూ కీలక అంశములగా గుర్తించిన వానిపై తగు సవరణలు చేయాలి. ఆయా దేశాలు, ప్రాంతీయ మత్స్య సంస్థలు ఈ చర్యలు పూర్తిచేసి అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళికలో ప్రశంశాత్మక చర్యలుగా పేర్కొనబడిన అంశములపై 2005 సంవత్సరము లోగా క్రమేణీ అమలు పూర్తి చేయాలి.

iii. సమగ్రంగా రూపొందించిన ఆచరణ విధానాలు: జాతీయ, అంతర్జాతీయ జలాల్లో చేపల వేట సామర్థ్యము నిర్వహణలో వేట సామర్థ్యాన్ని ప్రభావితము చేసే అన్ని అంశములు పరిగణించాలి

iv. సంరక్షణ: చేపల వేట సామర్థ్యము నిర్వహణ ప్రణాళిక ఈ క్రింది అంశములలో లక్ష్యసాధన దిశగా అనగా చేపల సంతతి మరియు జనాభాను సంరక్షిస్తు వాటి సమస్థితి వినియోగము జరిగేటట్లు ఉండాలి. సముద్ర పర్యావరణ రక్షణకు ముందు జాగ్రత్త హెచ్చరికలకు అనుగుణంగా ఉండాలి. చేపల వేట బైక్యాచ్ లో వ్యర్థ పదార్థాలు విసర్జితాలు తగ్గించుకోవాలి ఎంపిక చేసిన పర్యావరణ పరంగా భద్రత గల స్నేహపూర్వక వేట విధానాలను వాడుకోవాలి సముద్ర వాతావరణము లోని జీవవైవిధ్యతను కాపాడాలి.చేపల ఆవాసాలు నివాస ప్రాంతాల రక్షణ అనేది ప్రత్యేకమైన అంశములగా గుర్తించాలి.

v. ప్రాధాన్యత ఏయే రకాల చేపల వేట విధానాల్లో నిస్సందేహంగా అధికంగా చేపల వేట జరుగుతున్నదో ఆయా రకాల చేపల వేట విధానాలు సంతతి సంరక్షణకు దోహదపడేలా ఉండాలి.

vi. ఆధునిక సాంకేతిక పద్ధతులు: చేపల వేట జరిగే అన్ని ప్రాంతాలలో పర్యావరణపరంగా స్నేహ పూర్వకమైన సాంకేతికంగా మెరుగుపడుతున్న పద్దతులను పరిగణలోనికి తీసుకుంటూ చేపల వేట సామర్థ్యము నిర్వహణ ప్రణాళిక రూపొందిచాలి.

vii. చలన శక్తి (Mobility): చేపల వేట సామర్థ్యము నిర్వహణలో చేపలవేట ప్రావీణ్యతను ప్రోత్సహిస్తూ మత్స్యకారుల సామాజిక - ఆర్థిక అంశములు మెరుగుపరిచే విధంగా, పర్యావరణపరంగా స్నేహపూర్వకమైనదిగా పడవలతో వేటచేసినప్పుడు సమస్థితిపై వ్యతిరేక ప్రభావము చూపుచున్నట్లైతే తగు చర్యలు తీసుకోవాలి.

viii. పాదదర్శకత: ప్రవర్తన నియమావళిలోని ఆర్టికల్ 6 -13 ననుసరించి అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక అమలు జరగాలి.

10. ప్రవర్తన నియమావళిలోని ఆర్టికల్ 5లోని అంశములకనుగుణంగా తమదేశీయ జలాల్లోనూ మహాసముద్ర జలాల్లోనూ సమర్ధవంతముగా చేపలవేట చేయడానికి, అట్టి మత్స్య సంపద దరిచేరడానికి, అంతర్జాతీయ న్యాయపర అంశములకు వారి న్యాయపరమైన హక్కులు మరియు భాధ్యతలకు అనుగుణముగా అభివృద్ధిచెందుతున్న దేశాల వేట చేసే శక్తి సామర్ధాలను పెంపొందించే విధంగా అంతర్జా తీయ కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలి.

### III. విభాగము - సత్వర చర్యలు

### సెక్షన్ I : చేపల వేట సామర్ధ్యమును మదింపుచేసి గమనించుట చేపలవేట సామర్థ్యము పరిగణన

11. చేపలవేట సామర్ధ్యమునకు సంబంధించిన మౌలికాంశాలను అర్ధము చేసుకోవడానికి ఏవిధముగా కొలతలు చేయవచ్చునో, గమనించవచ్చులో అను అంశములపై పరిసోధన చేయడానికి ఆయా దేశాలు జాతీయ, ప్రాంతీయ మరియు ప్రపంచ స్థాయిలో సమన్వయముతో చేసే చర్యలను సమర్ధించాలి.

12. చేపల వేట సామర్థ్యము నిర్వచనము మరియు దాని సామర్థ్యము కొలుచుటకు గాను వీలైనంత వరకు 1999 సంవరత్సము లోపుగా ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థవారి ద్వారా సాంకేతిక సంపదింపుల గురించి సంస్థకు అన్ని దేశాల వారు చేయూతనివ్వాలి. ఆ తరువాత గణాంక వివరాల సేకరణ మరియు విశ్లేషణ నివేదిక రూపకల్పనకు ఈ నివేదిక ద్వారా జాతీయ ప్రాంతీయ మరియు ప్రపంచ స్థాయిలో వేట చేయు సామర్థ్యము వేట చేయు సామర్థ్యము మించి యున్నచో విషములపై ఈ సంప్రదింపుల ద్వారా వచ్చే ఫలితములు ప్రత్యేక మార్గదర్శక సూత్రమలుగా ఏర్పడవలెను అను అంశము గమనించదగినది. సముద్ర చేపల సంతతి ప్రజాతులను గమనించడము, విశ్లేషించడము, వానిని వేటాడుకు కావలసిన పడవల గురించి తీసుకొనవలసిన సత్వర చర్యలు

13. 2000 సంవత్సరాంతానికి వివిధ దేశాలు ముఖ్యమైన చేపల ప్రజాతులను వేటాడుట కొరకు జాతీయ స్థాయిలో వినియోగములో ఉన్న పడవల వేట సామర్థ్యముపై ప్రాథమిక మదింపు పూర్తిచేసి ధ ఫధఫాలుగా ఈ ముద్రింపుపై ప్రస్తుత సమాచారమును జోడించి సన్నద్ధము చేయాలి.

14. 2001 సంవత్సరమునాటికి వివిధ దేశాలు తమ జాతీయ మత్స్య సంపద ప్రజాతులను సక్రమంగా గుర్తించి సత్వర చర్యలు తీసుకునేందుకు కావలసిన పడవలను గుర్తింపు పూర్తి చేసి దఫదఫాలుగా ఈ ముద్రింపుపై ప్రస్తుత సమాచారమును జోడించి సన్నద్ధము చేయాలి.

15. సరిహద్దులు దాటి జరిగే చేపల వేట స్ట్రాడ్లింగ్ లోను దూర ప్రాంతాలకు ప్రవాసము జరుగునపుడు, మహాసముద్రములో వేట చేయునప్పుడు, ఆయా దేశాలు నిర్ణయించిన కాలక్రమము పరిధికి లోబడి ప్రాంతీయ స్థాయిలో ఇదేవిధమగా చేపలవేట సామర్థ్యము మదింపు చేయుటలో (సంబంధిత ప్రాంతీయ మత్స్య సంస్థలతో కాని దీనికి తగిన విధముగా పనిచేయచున్న సంస్థలకు కాని ): ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థకు సహకారము అందించాలి.

**చేపల వేట పడవల రికార్డులు తయారుచేయుట మరియు భధ్రపరచుట**

16. అవసరాలకు తగిన విధంగా మరియు ఇతర జాతీయ ప్రమాణాలతో సరితూగే విధంగా చేపల వేట పడవల రికార్డులు తయారుచేయుట మరియు బధ్రపరచుటకు ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థకు ఆయా దేశాలు చేయూతనివ్వాలి.

17. ఆయా దేశాలకు తగిన విధముగా మరియు ఇతర జాతీయ ప్రమాణాలతో సరితూగే విధంగా చేపల వేట పడవల రికార్డులు తయారుచేసి ఈ సమాచారమును అందించడానికి ప్రత్యేక నిబంధనలు రూపొందించాలి.

18. 2000 సంవత్సరములోగా ఆయా దేశాలు ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థవారికి మహా సముద్రములలో వేటాడే చేపలవేట పడవల అంతర్జాతీయ రికార్డును ప్రస్తుతము ఉపయోగములోని ఆజ్ఞపాలన అంగీకార పత్రములోని నమూనా ప్రకారము తయారు చేయుటకు చేయూతనివ్వాలి. ఇది మహాసముద్రములో వేటాడే పడవల అంతర్జాతీయ సంరక్షణ మరియు నిర్వహణ చర్యలను తప్పని సరిగా అంగీకరించి అమలు చేయుటకు కావలసిన Compliance అంగీకారము రూపొందించు వరకు పైన పేర్కొన్న నమూనాలు ఉపయోగించవలెను.

19. చేపల వేటపై వివిధ సహజ వనరుల నిర్వహణ వ్యవస్థల ప్రభావమును గమనిస్తూ, పరిగణలోనికి తీసుకుంటూ చేపలవేట నిర్వహణకు జాతీయ కార్యాచరణ ప్రణాళికను ఆయా దేశాలు, రూపొందించి అమలు చేస్తూ దాని ఉపయోగము పరిశీలించవలెను.

20. ఆయా దేశాలు చేపలవేట సామర్థ్యము సక్రమంగా పరిశీలించుటకు కావలసిన క్రమబద్ధమైన మరియు ఖచ్చితమైన పద్ధతులు రూపొందించ వలసియున్నది. అదేవిధంగా లభ్యంగా ఉన్న మత్స్య సంతతి మరియు నిర్వహణ ఉద్దేశ్యాలకు విభిన్నంగా ఉన్నట్లయితే దానిని క్రమము తప్పకుండా పరిశీలిస్తూ ఉండాలి.

21. 2002 సంవత్సరానికి చేపలవేట సామర్థ్యము నిర్వహణపై జాతీయ ప్రణాళికను ఆయా దేశాలు రూపొందించి ప్రజలకు అందుబాటులో ఉంచాలి. అంతేకాక లభ్యముగా ఉన్న సహజవనరులలో సమస్థితిగా చేపలవేట కొనసాగించడానికి సామర్థ్యానికి సరితూగే విధంగా అవసరమైనచో చేపలవేట చేయు సామర్థ్యాన్ని తగ్గించుకోవాలి. చేపల సంపద మదింపు ఆధారముగా ఏయే చేపల ప్రజాతులు ఎక్కువగా వేట చేయ బడిన గుర్తింపు బడినవో ఆయా చేపల సంతతి రక్షణను ప్రత్యేక శ్రద్ధవహించి చేపలవేట సామర్థ్యము నిర్వహణలో సత్వరమే మార్పులు చేపట్టవలెను.

22. చేపలవేట సామర్ధ్యమును తగ్గించవలసినప్పుడు దాని వలన ప్రభావితము చెందే మత్స్యకారుల సామాజిక- ఆర్ధిక అవసరములను పరిగణలోనికి తీసుకుంటూ వారికి ప్రత్యమ్నాయ ఉపాధి మరియు జీవనోపాధి అవకాశాలను పెంపోందించడానికి, ఆయా దేశాలు జాతీయ ప్రణాళికలను రూపొందించ డానికి తగిన విధంగా ఆలోచనలు చేయాలి.

23.మత్స్య సంపద నిర్వహణకు జాతీయ ప్రణాళిక అవసరము లేదని భావించినచో ఆయా దేశాలు ప్రస్తుతము అమలు జరుతున్న మత్స్యసంపద నిర్వహణలో చేపలవేట సామర్ధ్యము అనుగుణమైన విధంగా ఉండేట్లు విధిగా సరిచేసుకోవాలి.

24. కనీసము నాలుగు సంవత్సరములకు ఒక సారి జాతీయ ప్రణాళిక అమలు సమీక్షద్వారా చేపలవేట నిర్వహణలో అయ్యే ఖర్చులు ఆదాయమునకు సరిపడే విధముగా ఉండేట్లు, చేపల వేట సామర్ధ్యము పభావము పెంపొందుటకు అమోఘమైన వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందించాలి.

**రాయతీలు మరియు ఆర్థికపరంగా ప్రోత్సాకాలు.**

25. చేపల వేట సామర్ధ్యము నిర్వహణకు జాతీయ ప్రణాళికను రూపొందించే టప్పుడు ఆయా దేశాలు అన్ని రకాల కారణ హేతువుల ప్రభావమును మదింపుచేయాలి ఇందులో ముఖ్యంగా రాయతీలు ఇవ్వడము చేత అధికంగా జరిగే చేపల వేట వలన మత్స్య సంపద సమస్థితిగా వేట కొనసాగించడము పై వ్యతిరేక ప్రభావము ఏర్పడునున్నదా అధికంగా వేట చేయడము మరియు సమస్థితిని విభిన్నము చేయకుండా ఉండడానికి సానుకూల లేదా తటస్థప్రభావము కలిగించేవిగా ఉన్నాయా అను అంశాలు పరిశీలించాలి.

26. ఆయా దేశాలు సంప్రదాయ మత్స్యకారుల అవసరములకు తగు ప్రాధాన్యత ఇస్తూ, చేపలవేట సామర్ధ్యము అధికంగా పెంపొందించుట వలన ప్రత్యక్షంగా కాని, పరోక్షంగాకాని మత్స్య సంతతి సహజ వనరుల సమస్థితిపై వ్యతిరేక ప్రభావము ఏర్పడకుండా (d)రాయతీలు మరియు ఇతర ఆర్ధిక ప్రోత్సాహకాలతో సహా ఇతర అంశములను, ఈ కారణభూతమైన అంశాలను తగ్గించడము మరియు క్రమేణ పూర్తిగా తీసివేయడము చేయాలి.

**ప్రాంతీయ అంశములను యోచించుట**

27. చేపలవేట సామర్ధ్యము తప్పని సరిగా సమర్ధవంతముగా నిర్వహించేందుకు ఆయా దేశాల వారి అవసరములకు అనుగుణంగా ప్రాంతీయ మత్స్య సంస్థలకు సహకరించడముగాని ఇతర విధాలుగా సహకారము అందించాలి.

28. చేపలవేట సమర్ధవంతంగా నిర్వహించడానికి ఉద్ధేశ్యింపబడిన అంతర్జాతీయ ఏర్పాటులు అనగా పరిశోధన, శిక్షణ, సమాచార పత్రాలు విధ్యాభోధన పరికరాలు రూపొందించుట / నిర్వహణల గురించి ఆయా దేశాల వారు తప్పని సరిగా ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థతో కలసి పనిచేయాలి.

**III. సెక్షన్ అంతర్జాతీయ అంశములను యోచించుట:**

29. చేపలవేట సామర్ధ్యమునకు సంబంధించిన అంతర్జాతీయ ఒప్పందములలో పాల్గొనుటకు ఆయా దేశాలు తప్పకుండా ప్రయత్నించాలి. ఇంకనూ మరి ముఖ్యంగా చేపల సంతతి మరియు దూర ప్రాంతాలకు ప్రవాసము వెళ్ళే చేపల సంతతి పరిరక్షణ మరియు నిర్వహణల గురించి 10వ డిసెంబరు 1982 తేదీన జరిగిన సముద్రమునకు సంబంధించిన న్యాయ అంశములపై ఐక్యరాజ్య సమితివారి మహాసభలో తీసుకున్న నిర్ణయాల అమలు గురించి జరిగిన ఒప్పందము మరియు ఆజ్ఞాపాలన ఒప్పందముల అమలులో పాల్గొనవలసియున్నది.

30. ఆయా దేశములు తమదేశములో అమలులో ఉన్న పధ్ధతుల ప్రకారము వివిధ ప్రాంతీయ మత్స్య సంస్థల మధ్య సమాచారము ఇవ్వడము పుచ్చుకోవడము జరిగే విధంగా సహకారము,తోడ్పాటు తప్పనిసరిగా అందించాలి.

31. ఆయా దేశాలు మహాసముద్రములలో చేపలవేట చేసే పడవల చేపలవేట సామర్ధ్యము సక్రమనిర్వహణ జరిగే విధంగా తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలి. అంతేకాక చేపలవేట పరిమితికి మించి జరుగుచున్నచో తదననుగుణంగా చేపలవేట సామర్ధ్యాన్ని ఆయా దేశాలు తగ్గించుకోవడానికి సహకారము అందించాలి.

32. ఆయా దేశాలు చేపల వేట జరిగే ప్రాంతాలను అనుసరించి ప్రాంతీయ మత్స్య సంస్థలతోను ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థతోను మహాసముద్రములలో తమదేశ తీర ప్రాంతాలలో వివిధ చేపల వేట (d) పరిమాణము గురించి గణాంక వివరాల సేకరణన (d) తప్పని సరిగా మెరుగు పరచాలి.

33. అంతర్జాతీయ న్యాయపర అంశములు అమలుచేయాల్సిన ముఖ్యదేశములైనప్పటికి తమ ఆధీన ప్రాంతములో చేపలవేట చేసే పడవలు సంఖ్యా పరంగా కాని, సరిహద్దుల పరంగా కాని అచట అమలులో ఉన్న అంతర్జాతీయ న్యాయపర అంశములు, మరియు అంతర్జాతీయ సంరక్షణ మరియు నిర్వహణ అంశములను ఉల్లంఘించడమో లేదా పాటించక పోవడమో చేయున్నప్పటికి ఈ ముఖ్యదేశాల వారు సంబంధిత పడవలపై అంతర్జాతీయ న్యాయ పరంగా చర్యలు తీసుకోవలసిన తమ భాధ్యతను సక్రమంగా నిర్వహించలేని పరిస్థితులను, అన్ని సభ్యదేశాల వారు తప్పని సరిగా గమనించవలెను. విభిన్న దేశాల సహాయ సహకారములతో ఈ ముఖ్య దేశాలు తప్పని సరిగా ప్రాంతీయంగా చేపలవేట సామర్ధ్యము నిర్వహణ అంశములపై జరిగే చర్యలను బలపరిచేవిధంగా పనిచేయుటకు అన్ని దేశాల వారు సమన్వయముతో కృషిచేయాలి.

34. ప్రాంతీయ మత్స్య సంస్థలు లేదా తదనుగుణ సంస్థలలో ఆయా దేశాలవారు సభ్యులుగా చేరుటకు తప్పని సరిగా కృషిచేయాలి.అంతేకాక ఆయా దేశాల పడవలు సంరక్షణ మరియు నిర్వహణ అంశములపై ఆయా సంస్థలు ధృవీకరించిన చర్యలను పాటించే విధంగా కృషిచేయాలి.

35. ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థ సహకారముతో ప్రాంతీయ మత్స్య సంస్థలు మరియు తదితర సన్నాహక సంస్థలు ఆజ్ఞాపాలన ఒప్పందము ఆర్టికల్ VIకు అనుకూలంగా ధృవీకరించిన సంరక్షణ మరియు నిర్వహణ అంశములను ఆజ్ఞాపాలన చేయని పడవలు ఇంకా కొనసాగిస్తున్న అక్రమ చేపలవేట సమాచారమును ఆయాదేశాల వారు తప్పని సరిగా పరస్పరము బదిలి చేసుకోవాలి.

36. ఆజ్ఞాపాలనా ఒప్పందము సత్వరమే అమలులోనికి వచ్చిన విధంగా భావించి ఆయా దేశాల వారు ఈ ఒప్పందము ఆర్టికల్ IIIకి సంబంధించిన అంశముల అమలు గురించి తప్పని సరిగా కృషి చేయాలి.

37. సంబంధిత దేశాలు నిర్ధేశిత ధృవీకరణము మరియు వారు అంగీకారము తెలుపకుండానే వారి ఆ ధీనములోనికి వేట సామర్ధ్యము బదిలీ చేయడము జరగకుండా అన్ని దేశాల వారు తప్పని సరిగా సరి చూసుకోవాలి.

38. మఖ్యదేశములుగా తమ విధులు నిర్వర్తించుతూ మహాసముద్రములో భాధ్యతాయుత చేపలవేట ప్రవర్తన నియమావళికి విభిన్నంగా ఏదేశాల వారు కూడా జాతీయ పతాకాలు గల వేట పడవలను మహాసముద్ర ప్రాంతములలో వేట చేయకుండా ఉండే విధంగా వారు తప్పని సరిగా చర్యలు తేసు కోవాలి.

### IV) సెక్షన్ : అంతర్జాతీయ చేపలవేటకు చెంది త్వరితగతిన పరిక్షరించవలసిన బృహత్ అంశములపై వెంటనే చర్యలు చేపట్టడము

39. చేపల వేట సామర్ధ్యము నిర్వహణ దిశగా అంతర్జాతీయ చేపలవేటకు సంబందించి త్వరితగతిన పరిష్కరించవలసిన బృహత్ అంశములపై ఆయా దేశాలవారు వెంటనే తప్పని సరిగా చర్యలు చేపట్టా లి.ఇందులో సరిహద్ధులు దాటి జరుగుతున్న చేపలవేట గురించి, (Straddlign) గురించి, దూర ప్రాంతాలకు ప్రవాసము జరిగే స్థితిలోనూ మహాసముద్ర చేపల సంతతి పరిమితులు మీరి వేట జరిగిన సందర్భాలకు ప్రాధాన్యత ఇవ్వవలెను.

40. అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళికలో పేర్కొన్న సంబంధిత అంశములకు తోడుగా ఆయాదేశాల వారు శక్తి సామర్ధ్యముల చక్రమునకు లోబడ వ్యక్తిగతంగా కాని పరస్పరంగా ఇరువురు సహకరించు కొని గాని తగిన విధంగా నిర్వహణ వ్యూహములు రూపొందించాలి. ఈ నిర్వహణ వ్యూహము ఉద్ధేశ్యము ఆ ప్రాంతములో పరిమితిని మించి వేట చేయుట వలన అంతరించిపోతున్న చేపలజాతులను, సంత తిని తిరిగా మునుపటి విధంగా సమస్థితి స్థాయికి తీసుకొనిరావడానికి చేపల వేట పడవల సంఖ్యను గణనీయంగా తగ్గించాలి.

i. ఆర్థికంగా ఎంతో విలువగల చేపల ప్రజాతులు పరిమితిని మించి వేటచేయుట ద్వారా ఆర్థికంగా దాని ప్రాధాన్యత తగ్గకుండా వాటి ప్రజాతులు సమస్థితిగా కొనసాగించే విధంగా మరియు ఆర్థికంగా వాటిని వేట చేయుట సాధ్యపడే విధంగా చేయవసిన చర్యలలో ఆయా పజాతులను వేట చేసే పడవల సంఖ్యను తగ్గించవలెను.

ii. ఆయా ప్రాంతములలో లభ్యమయ్యే చేపల సంతతి స్థితికి అనుగుణముగా పరిమితికి మించి వేట చేయు సామర్థ్యము ఇతర చేపల ప్రజాతుల వేట గురించి బదిలీ చేయునప్పుడు అట్టి జాతులు పూర్తిగా కాని, పరిమితికి మించి కాని, ఆయా జాతుల చేపలు పట్టుబడి జరిగి అంతరించిపోకుండా జాగ్రత్తలు తీసు కోవాలి.

## IV) విభాగము - సత్వర అములుకు అనుసరించే విధానాలు

41. జాతీయ స్థాయిలో, ప్రాంతీయ స్థాయిలో మరియు ప్రపంచవ్యాప్తంగా చేపలవేట సామర్థ్యము నిర్వహణ చేయవలసిన ఆవశ్యకత గురించి అందుకు అయ్యే ఖర్చులు చేపలవేట సామర్థ్యముల సవరణలు చేయడము వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన పెంపొందించడానికి ఆయా దేశాల వారు తప్పని సరిగా సమాచార వితరణ పథకాలు రూపొందించాలి.

శాస్త్ర, సాంకేతిక అంశములపై సహకారము

42. చేపల వేట సామర్థ్యము నిర్వహణ అంశమునకు సంబంధించిన శాస్త్ర, సాంకేతిక అంశములపై సమాచారము పరస్పరము అందించుకొనుటకు ఆయా దేశాలు తప్పని సరిగా చేయూత ఇవ్వాలి. ప్రస్తుతము లభ్యముగా ఉన్న ప్రాంతీయ మరియు ప్రపంచ వ్యాప్త సంస్థల ద్వారా ఈ సమాచారబదిలో విశ్వవ్యాప్తంగా అందుబాటులోనికి రావాలి.

43. చేపలవేట సామర్థ్యము నిర్వహణ అంశమునకు సంబంధించి అభివృద్ధి చెందుతున్న దేశాల వారికి కావలసిన శిక్షణ మరియు శిక్షణా సంస్థల బలోపేతము చేయడమేకాకుండ ఆర్థికంగా, సాంకేతిక పరంగా మరియు ఇతర విధాలుగా అన్ని రకాల సహాయాలను ఆయా దేశాల వారు తప్పని సరిగా అందించుతూ తోడ్పడాలి.

నివేదికలు సమర్పించుట:

44. చేపలవేట సామర్థ్యము నిర్వహణ గురించి ఆయా దేశాల వారు అమలుచేయుచున్న ప్రణాళికల మదింపు చేసి దాని మెరుగు పరచుటకు మరియు మెరుగైన పద్ధతిలో అమలు గురించి ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థకు పంపే ప్రవర్తన నియమావళి నిర్వహణలో భాగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు క్రమము తప్పకుండా ప్రతి 2 సంవత్సములకు ఒక్కసారి పంపే నివేదికలో వీటిని పొందు పరచాలి.

---

9. సూచిక : వేట సామర్థ్యమును తగ్గించే పరిమాణము వివిధ చేపల జాతులననుసరించి నిర్ధారించ బడుతుంది. ట్యూనా పొడవాటి గాలము - త్రాడు వేట విధానములో ఈ తగ్గింపు 20 నుంచి 30% వరకు తగ్గించవలెను. (లాజొల్లా నగరము, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో 15 నుండి 18 తేదీలు ఏప్రిల్ 1998 సంవత్సరములో ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థ చేపల వేట సామర్థ్యము నిర్వహణపై ఏర్పరచిన కార్యాపేక్ష సంఘము నివేదిక -ప్ర.ఆ. మరియు వ్య. సంస్థ మత్స్య నివేదిక నెం.586)

**ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థ పాత్ర :**

**45.** ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థవారు వివిధ సమావేశములలో తీసుకున్న నిర్ణయములకు అనుగుణంగా పరిమితిని మించి ఎక్కువగా చేపలవేట చేయుటకుగల కారణములను గుర్తించి తదుపరి పరిశీలించుటకు అవసరమైన అన్ని గణాంక వివరములను సంబంధిత సమాచారమును సేకరించవలయును. వేటకు కావలసిన వేట జరిగిన తరువాత పరిణామాలపై నియంత్రణ లేకపోవడము సమస్థితిని విచ్ఛిన్నముచేసే చేపలవేట నిర్వహణ పద్ధతులు మరియు రాయతీలు మొదలగునవి సామర్థ్యమును మించి చేపలవేట జరుగుటకు కారణాలు.

**46.** చేపలవేట సామర్థ్యము నిర్వహణకు జాతీయ ప్రణాళికను అమలు చేయుటకు ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థవారు వివిధ సమావేశములలో తీసుకున్న నిర్ణయములకు అనుగుణంగా ఆయా దేశాలలో జరుగుచున్న సాధారణ పథకముల కార్యక్రమాల్లో సంబంధిత దేశాలకు సహాయ సహకారాలు అందిస్తుంది.

**47.** చేపల వేట సామర్థ్యము నిర్వహణకు జాతీయ ప్రణాళికలను అమలు చేయుటకు ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థవారు వివిధ సమావేశములలో తీసుకున్న నిర్ణయములకు అనుగుణంగా ఆయా దేశములలో అమలు జరుగుచున్న సాంకేతిక సహాయ ప్రాజెక్టుల సాధారణ నిధుల లభ్యతను బట్టిమరియు ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థకు ఈ పథకము క్రింద ఇచ్చిన ప్రత్యేక బడ్జెట్ కేటాయింపుల ద్వారా గాని నిధులు సమకూర్చబడును.

**48.** అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక అమలు పై ప్రగతి ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థవారి కమిటీ ఆన్ ఫిషరీస్ ద్వారా ప్రతిరెండు సంవత్సరములకు ఒకసారి నివేదిక సమర్పించ వలను.

అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళికలు స్వచ్ఛందంగా రూపొందించబడి ఆయాదేశాలను వర్తించు పత్రము ఇందులోని అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళికలలో దీనిని అమలుపరచు దేశాలు చేయవలసిన కార్యక్రమాలు అనగా సమస్య ఉత్పన్నమైయున్నదో తెలియడానికి మదింపు చేయుటను జాతీయ కార్యాచరణ పథకము రూపకల్పనకు అనుసరించవలసిన పద్ధతులు జాతీయ స్థాయి సమీక్షలు నిర్వహించుటకు నివేదికలు సమరింపంచడానికి కార్యాచరణ పథకములోని పద్ధతులు పొందుపరచ బడినవి నిర్దేశిత చర్యలు అమలు పరుచుటకు కాలవ్యవధి పేర్కొనబడినది.

*Translated and Printed by the Bay of Bengal Programme*
*Inter-Governmental Organisation*
*March 2016*